
# BJP TELANGANA MANIFESTO





A Promise for inclusive Development

# బంగారు తెలంగాణ బిజెపి ధ్యేయం


Commitment
Character
Credibility



- రైతులకు - నీళ్ళు, విద్యుత్
- విద్యార్థులకు - నాణ్యమైన విద్య
- యువతకు - సరైన ఉద్యోగాలు
- మహిళలకు - గౌరవం, రక్షణ
- వ్యాపారవేత్తలకు - ప్రోత్సాహకాలు
- వినియోగదారులకు - అందుబాటులో ధరలు

## భారతీయ జనతా పార్టీ

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రణాళిక


People need
Congress Mukth
Bharath...
...NaMo Bharath

| విషయసూచిక | పేజి |
|---|---|


**1.** ప్రవేశిక ................ **5**

**2.** శ్రీ నరేంద్ర మోడి దార్శనికతతో తెలంగాణ మానిఫెస్టో అనుసంధానం ................ **5**

2.1 బ్రాండ్ ఇండియా సృష్టికి దార్శనికత - 5T లు ................ 5

2.2 సత్పరిపాలనకు ఇంద్రధనుస్సు వ్యూహం ................ 5

**3.** వైభవోజ్వల తెలంగాణ కోసం జరిపిన పోరాటాన్ని గుర్తించటం ................ **6**

3.1 రాష్ట్ర ప్రభుత్వ సెలవు దినాలు ................ 6

3.2 కొమురం భీమ్ సేవలను గుర్తించటం ................ 6

3.3 తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించటం ................ 6

**4.** విద్యుత్ ................ **7**

**5.** నీటి పారుదల ................ **7**

**6.** వ్యవసాయం ................ **8-11**

6.1 వ్యవసాయ విధానం ................ 8

6.2 రైతులకు మార్గ నిర్దేశం ................ 10

6.3 వ్యవసాయ పరపతి, సబ్సిడీలు, బీమా ................ 11

6.4 ఆహారం, పౌర సరఫరాలు ................ 11

**7.** విద్య, ఉద్యోగాలు, నైపుణ్యాలు, పరిజ్ఞాన నిర్వహణ ................ **11-14**

7.1 ప్రాథమిక, మాధ్యమిక విద్య ................ 11

7.2 బాలికా విద్యకు ప్రాధాన్యం ................ 12

7.3 ఇంగ్లీషు విద్యకు ప్రాధాన్యం ................ 12

7.4 ఉపాధ్యాయులకు ప్రాధాన్యం ................ 12

7.5 ఉన్నత విద్య, సాంకేతిక విద్య ................ 12

7.6 ఉద్యోగాలు, నైపుణ్యాలు, పరిజ్ఞాన నిర్వహణ ................ 13

7.6.1 ఉద్యోగాలు ................ 13

7.6.2 నైపుణ్యాలు, పరిజ్ఞాన నిర్వహణ ................ 13

7.6.3 మహిళల్లో పరిశ్రమల వ్యవస్థాపకత్వాన్ని ప్రోత్సహించడం ................ 14

**8.** పరిశ్రమలు, వాణిజ్యం ................ **14-18**

8.1 పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య స్ఫూర్తిని పునరుద్ధరించడం ................ 14

8.2 తెలంగాణలో వ్యాపార నిర్వహణ సౌలభ్యం ................ 15

8.3 తెలంగాణ పారిశ్రామిక ప్రోత్సాహక విధానం ................ 15

8.4 ప్రత్యేక ప్రాధాన్య పారిశ్రామిక ప్రాజెక్టులు ................ 16

8.5 తెలంగాణలో చక్కెర కర్మాగారాలు ................ 17

8.6 సింగరేణి కాలరీలు ................ 17

8.7 ప్రత్యామ్నాయ ఇంధనం ................ 17

8.8 సమాచార టెక్నాలజీ ................ 17

8.9 చలనచిత్ర పరిశ్రమ ................ 18

8.10 గల్ఫ్ వలసదారులు ................ 18

**9.** ఆరోగ్యం, పారిశుద్ధ్యం ................ **18-19**

9.1 ఆరోగ్య సంరక్షణ ................ 18

9.2 లక్ష్య నిర్దేశిత ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు ................ 19

| విషయసూచిక | పేజి |
|---|---|
| **10. బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం** | **20-21** |
| 10.1 బిసిలు, దళితులు, గిరిజనులకు ప్రాధాన్యం | 20 |
| 10.2 సీనియర్ సిటిజన్లు, వికలాంగులు, వితంతువులకు ప్రాధాన్యం | 21 |
| **11. స్థానిక సంస్థలు, రాష్ట్ర పాలన** | **21-22** |
| 11.1 స్థానిక సంస్థల పన్నులు | 21 |
| 11.2 స్థానిక సంస్థల మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు | 22 |
| 11.3 ప్రొహిబిషన్, ఎక్సైజ్ | 22 |
| 11.4 వక్ఫ్‌బోర్డు ఆస్తుల నిర్వహణ | 22 |
| 11.5 హైదరాబాద్‌లో పార్కింగ్ | 22 |
| **12. యువత, క్రీడలు** | **23** |
| **13. సంస్కృతి, పర్యాటకం** | **23-25** |
| 13.1 తెలంగాణ పండుగలు | 23 |
| 13.2 సంప్రదాయ సంస్కృతీ పరిరక్షణ | 24 |
| 13.3 ప్రార్థనా స్థలాలు, యాత్రా స్థలాలు | 24 |
| 13.4 తెలుగుకు ప్రాధాన్యం | 24 |
| 13.5 పర్యాటకానికి రోడ్ మ్యాప్ | 24 |
| 13.6 రాత్రివేళ వాణిజ్య కార్యకలాపాలు | 25 |
| 13.7 హైదరాబాద్ అంతర్జాతీయ ఉత్సవం | 25 |
| **14. శాంతిభద్రతలు** | **26-28** |
| 14.1 పోలీసు దళా28ల పటిష్టత | 26 |
| 14.2 పోలీసు సంస్కరణలు | 26 |
| 14.3 మహిళలపై నేరాలు | 27 |
| 14.4 నేరం; పోలీసు సంక్షేమం | 27 |
| 14.5 కోర్టుల ద్వారా సకాలంలో, సత్వర న్యాయం | 28 |
| 14.6 జైళ్ళు | 28 |
| **15. గవర్నెన్స్ మరియు సాధారణ పరిపాలన** | **28** |
| **16. అడవులు, పర్యావరణం, వన్యప్రాణులు** | **29** |
| **17. జిల్లావారీ రోడ్ మ్యాప్** | **30-32** |
| 17.1 ఖమ్మం | 30 |
| 17.2 నిజామాబాద్ | 30 |
| 17.3 కరీంనగర్ | 30 |
| 17.4 ఆదిలాబాద్ | 30 |
| 17.5 మెదక్ | 31 |
| 17.6 వరంగల్ | 31 |
| 17.7 రంగారెడ్డి | 31 |
| 17.8 హైదరాబాద్ | 31 |
| 17.9 మహబూబ్‌నగర్ | 32 |
| 17.10 నల్గొండ | 32 |

## 1. ప్రవేశిక

ఫ్యూడల్ మనస్తత్వం, దోపిడీదారీ విధానాల కారణంగా నిజాం ఏలుబడిలోని తెలంగాణ ప్రాంతం ఏ అభివృద్ధికీ నోచుకోలేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి 1948లో సైనిక జోక్యం తర్వాత హైదరాబాద్ రాజ్యాన్ని భారత్‌లో విలీనం చేశారు. 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అరకొర విద్యా సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు మౌలిక సదుపాయాలు కలిగిన తెలంగాణ జిల్లాలు, కోస్తా, ఆంధ్ర, రాయలసీమల్లోని ఇంతకంటే అభివృద్ధి చెందిన ప్రాంతాలతో విలీనం కావలసి వచ్చింది. వివక్ష పూరితంగా విలీనం జరగడం, ఆ సమయంలో కుదుర్చుకున్న వివిధ ఒప్పందాలను గౌరవించక పోవడం రెండు ప్రాంతాల మధ్య అంతరాన్ని పూడ్చటానికి బదులు అసమానతలను మరింత పెంచింది. ఇది ప్రజల అలజడికి ఆందోళనకు దారితీసింది. ఈ అసమానతలను రూపుమాపటానికి, శాశ్వత పరిష్కారాన్ని కోరుతూ ఆందోళనలు తలెత్తాయి. ఈ సమస్య పరిష్కారం కోరుతూ 1960ల చివరలోనూ, 1970ల ప్రారంభం లోనూ జరిగిన ఆందోళనలు పూర్తి ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. అసంపూర్ణ చర్యలు, ఒప్పందాలు అనివార్యమైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనను ఆలస్యం చేశాయి.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మొదటినుంచి బిజెపి నిబద్ధతతో మద్దతు ఇచ్చింది. ఈ ప్రాంత అభివృద్ధి కృషిలో ఇక్కడి ప్రజల ప్రత్యక్ష, క్రియాశీల పాత్రకు ప్రత్యేక రాష్ట్ర సాధన ఒక్కటే పరిష్కారమని బిజెపి విశ్వసించింది. ఈ విషయంలో బిజెపి నిబద్ధత తిరుగులేనిది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తెలుగు ప్రజలను చీల్చడంగా బిజెపి భావించడం లేదు. ఈ ప్రాంత ఆర్థిక సామర్థ్యాన్ని వెలికి తీయటానికి రాష్ట్రం ఏర్పాటు చేయడం ముందస్తు అవసరంగా విశ్వసించింది. ఈ ఏకైక లక్ష్యంతోనే 15వ లోక్‌సభలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో బిజెపి క్రియాశీల మద్దతును ఇచ్చింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం, తెలుగు మాట్లాడే ప్రజలకు రెండు రాష్ట్రాలు ఉండటం అనేది, ప్రాంతీయ అధికార కేంద్రాలుగా కీలకపాత్ర పోషించటానికి అంది వచ్చిన అవకాశంగా బిజెపి భావిస్తోంది. తెలంగాణ అభివృద్ధి కోసం సాగే సుదీర్ఘ ప్రయాణం ఈ రాష్ట్రం ఏర్పాటు చేయడంతో ఆగిపోదు. కొత్త రాష్ట్రం ఏర్పడిన క్షణం నుండి ఆ ప్రయత్నం మొదలవుతుంది. ఏ రాష్ట్రమైనా అందునా కొత్తగా ఏర్పడిన రాష్ట్రం సుఖ సంతోషాలతో సౌభాగ్యవంతంగా విరాజిల్లాలంటే సమర్థ నాయకత్వం, దూరదృష్టి, ఆచరణీయ ప్రణాళిక అవసరం. ఈ దృష్టితోనే బిజెపి భవిష్యదవలోకన పత్రాన్ని సమర్థిస్తోంది. ఈ ప్రాంతాన్ని భవిష్యత్తులో ఆర్థిక ప్రబలశక్తిగా, అభివృద్ధి కృషికి కేంద్రంగా మలిచే మానిఫెస్టోను ప్రజల ముందుకు తెచ్చాం.

వైభవోజ్వల తెలంగాణ కోసం తన ప్రజలకు భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రభుత్వం ఈ దిగువ వాగ్దానాలు చేస్తోంది.

## 2. శ్రీ నరేంద్ర మోడి దార్శనికతతో తెలంగాణ మానిఫెస్టో అనుసంధానం

న్యూఢిల్లీలో 2014 జనవరిలో జరిగిన బిజెపి జాతీయ మండలి సమావేశంలో 'బ్రాండ్ ఇండియా' నిర్మాణానికి నరేంద్రమోడి తన ఆలోచనలను, భవిష్యద్దర్శనాన్ని ప్రకటించారు. భారత అభివృద్ధికి సప్తసూత్ర కార్యక్రమాన్ని కూడా వెల్లడించారు. రాష్ట్ర మానిఫెస్టో ఈ అంశాలకు ప్రాధాన్యం ఇస్తుంది. శ్రీ మోడి దార్శనికతకు తెలంగాణ మానిఫెస్టోకు మధ్య సమన్వయాన్ని సాధించేందుకు వివరణాత్మక చిత్రణను పొందుపరిచాం.

### 2.1 బ్రాండ్ ఇండియా సృష్టికి దార్శనికత - 5'T'లు

ప్రపంచ వ్యాప్త గుర్తింపు, గౌరవం కలిగిన 'బ్రాండ్ ఇండియా'ను సృష్టించాల్సిన అవసరం గురించి బిజెపి జాతీయ మండలి సమావేశంలో శ్రీ మోడి ప్రసంగించారు. ఈ వ్యూహంలో భాగంగా ఇండియా బ్రాండ్‌ను ఇనుమడింప చేసేందుకు మోడి 5'T'లను ప్రతిపాదించారు. అవి ఇలా ఉన్నాయి :

- **Tradition (సంప్రదాయం)**
- **Technology (పరిజ్ఞానం)**
- **Tourism (పర్యాటకం)**
- **Trade (వాణిజ్యం)**
- **Talent (ప్రతిభ)**

ఈ ఐదు 'T'లతో పాటు ఈ మానిఫెస్టోలో ఆరో **'T' Transparency (పారదర్శకత)**ని కూడా చేర్చడం జరిగింది.

### 2.2 సత్పరిపాలనకు ఇంద్రధనుస్సు వ్యూహం

సత్పరిపాలనకు అనుసరించాల్సిన ఇంద్రధనుస్సు (ఇందులోని ఏడు వర్ణాల మాదిరే ఏడు అంశాలతో కూడిన) వ్యూహాన్ని కూడా జాతీయ మండలి సమావేశంలో శ్రీ మోడి నొక్కి చెప్పారు. అవి :

- భారతీయ సంస్కృతి
- మహిళలు
- యువశక్తి
- పరిజ్ఞానం
- వ్యవసాయం
- సహజ వనరులు (నీరు, భూమి, అడవులు, పర్యావరణం)
- ప్రజాస్వామ్యం

ఈ మానిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ఇంద్రధనుస్సు (పైన పేర్కొన్న ఏడు అంశాలు) వ్యూహంతో కూడా సునాయాసంగా అనుసంధానించవచ్చు.

## 3. 'వైభవోజ్వల తెలంగాణ' కోసం జరిపిన పోరాటాన్ని గుర్తించటం

### 3.1 రాష్ట్ర ప్రభుత్వ సెలవు దినాలు

తెలంగాణ రాష్ట్రంలో ఈ దిగువ పేర్కొన్న రోజులను గెజిటెడ్ స్టేట్ హాలిడేస్‌గా పరిగణించి ప్రభుత్వ సెలవులుగా బిజెపి ప్రభుత్వం పాటిస్తుంది.

- **జూన్ 2వ తేదీ** — **తెలంగాణ ఆవిర్భావ దినం**
- **సెప్టెంబర్ 17** — **తెలంగాణ విమోచన దినం**
- **అక్టోబర్ 19** — **గిరిజన సాధికార దినం**

  (అక్టోబర్ 19వ తేదీ కొమరం భీమ్ వర్ధంతిని గిరిజన సాధికార దినంగా ప్రకటిస్తాం.)

- ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన వారికి నివాళులు అర్పించేందుకు **తెలంగాణ రాష్ట్ర అమరవీరుల దినం** కూడా ప్రకటిస్తాం.

సెలవుల సంఖ్య పెరిగితే పరిశ్రమల వారికి ఇబ్బందులు ఎదురవుతాయి. వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వార్షిక సెలవుల జాబితాలను పూర్తిగా పరిశీలించాక, సెలవుల తుది జాబితాను (ఐచ్ఛిక సెలవులతో సహా) రూపొందిస్తాం.

### 3.2 కొమురం భీమ్ సేవలను గుర్తించటం

దేశ నిర్మాణంలోనూ, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపిన పోరాటంలోనూ కొమరం భీమ్, ఇతర గోండు గిరిజనుల సేవలను గుర్తిస్తూ, 'ఆదిలాబాద్ జిల్లా' పేరును **'కొమురం భీమ్ జిల్లా'**గా మారుస్తాం. దీంతోపాటు గిరిజనుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు ఈ దిగువ పేర్కొన్న చర్యలు తీసుకుంటాం.

- ప్రస్తుతం ఆదిలాబాద్‌గా వ్యవహరిస్తున్న జిల్లాలో తెలంగాణలోని వివిధ గిరిజన తెగల కోసం ప్రత్యేకించి ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పుతాం. అసంఖ్యాక గిరిజన జనాభాకు విద్యను అందించడంతో పాటు, గిరిజన చరిత్ర, సంస్కృతులపై సరికొత్త పరిశోధనలను ఈ విశ్వవిద్యాలయం చేపడుతుంది. ఈ రకంగా గిరిజన సంస్కృతి పరిరక్షణలో గిరిజన అధ్యయన కేంద్రంగా ఈ విశ్వవిద్యాలయం పాటుపడుతుంది.
- గిరిజన సంస్కృతిని పెంపొందింపచేసేందుకు గిరిజన కమీషన్‌ను నెలకొల్పాలని కూడా బిజెపి ప్రభుత్వం ఉద్దేశిస్తోంది. గిరిజన తెగల అభివృద్ధికి తగు వ్యూహాలను రూపొందించి వారి అభ్యున్నతికి పాటుపడటం ఈ కమిషన్ మౌలిక లక్ష్యం.

### 3.3 తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించటం

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకోసం తమ ప్రాణాలను పణం పెట్టి అమరులైన వారి త్యాగాలను గుర్తిస్తూ, బిజెపి ప్రభుత్వం ఈ దిగువ వాటిని ప్రకటిస్తుంది.

- తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా లేదా 3 ఎకరాల భూమి లేదా హైదరాబాద్‌లో 200 చదరపు గజాల ఇంటి స్థలం; దీంతో పాటు పెన్షన్.
- తెలంగాణ ఉద్యమాన్ని అణచివేయాలన్న కుట్రలో భాగంగా తెలంగాణ ఉద్యమ కారులపై పెట్టిన పోలీసు కేసులన్నింటినీ ఎత్తివేస్తాం.

## 4. విద్యుత్

తెలంగాణలోని బిజెపి ప్రభుత్వం రైతులకు 9 గంటల పాటు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తుంది. ఈ సందర్భంగా ఈ దిగువ వాటిని లక్ష్యంగా చేసుకోవడం జరుగుతుంది. తెలంగాణను విద్యుత్ మిగులు ఉండే రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి ప్రాధాన్యం.

- ప్రభుత్వ ఖర్చుతో లోపభూయిష్ట ట్రాన్స్ ఫార్మర్లను 24 గంటల్లోగా మార్చడం జరుగుతుంది. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించటానికి ఇందువల్ల వీలవుతుంది.
- ఐఎస్ఐ క్వాలిటీ సర్టిఫికేషన్ కలిగిన మోటార్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, సబ్సిడీలు కల్పిస్తాం.
- విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు డిమాండు-సరఫరా ప్రాతిపదికన నిర్ణీత కాలవ్యవధిలో చట్టబద్ధంగా విద్యుత్ కనెక్షన్లు అందిస్తాం.
- రైతులకు, కమ్యూనిటీకి సౌర పంపుసెట్లను 85 శాతం సబ్సిడీపై అందజేస్తాం. సబ్సిడీయేతర మొత్తాలను, సమాన నెలసరి వాయిదాలు (ఇఎమ్ఐ) సహా తేలిక పరపతి పద్ధతిలో చెల్లించవచ్చు.
- ఎన్‌టిపిసి సహకారంతో మణుగూరులో 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పుతాం. తెలంగాణలో ఉత్పత్తి అయ్యే బొగ్గును సమర్థవంతంగా వినియోగించుకుంటాం.
- ఎన్.టి.పి.సి. సహకారంతో భూపాలపల్లిలో 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పుతాం. ఇక్కడ కూడా బొగ్గును సమర్థవంతంగా వినియోగించుకుంటాం.

## 5. నీటిపారుదల

కీలక ప్రాధాన్యం ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులపై శ్రద్ధ చూపడం ద్వారా తెలంగాణ వ్యవసాయ సామర్థ్యాన్ని పూర్తిగా వెలికి తీయటానికి బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ సందర్భంగా దిగువ చర్యలను లక్ష్యంగా చేసుకుంటాం.

- ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టు హోదా కల్పనకు కృషి.
- అన్ని జిల్లాలలో జలయజ్ఞం సందర్భంగా చేపట్టదలచిన అన్ని మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేస్తాం.
- పర్యావరణ సమతూకం విషయంలో రాజీపడకుండా, సాధ్యమైన చోట చిన్న వాగులు, ఉపనదుల అనుసంధానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తాం. ఈ మేరకు నదులు, సరస్సులు, రిజర్వాయర్లు, కుంటల అనుసంధానానికి కూడా ప్రభుత్వం పాటుపడుతుంది. దీంతోపాటు భూగర్భ జలమట్టాలు పెంచటానికి కృషి చేస్తుంది. ఇందువల్ల రాగల ఐదేళ్ళలో 50 లక్షల ఎకరాలకు నిరాఘాటంగా సాగునీరు అందుతుంది. తెలంగాణ అభివృద్ధి నిధి నుంచి ఏడాదికి వేయి కోట్ల రూపాయలను ఇందుకోసం వెచ్చిస్తాం.
- తెలంగాణ ప్రాంతంలో ఎండిపోయిన సుమారు 30 వేల చెరువులను ఫీడర్ ఛానల్స్‌తో సహా పునరుద్ధరిస్తాం.
- తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, చేపట్టి ప్రతిపాదించిన ప్రాజెక్టులను రెండేళ్ళలో పూర్తి చేస్తాం. వీటిలో నెట్టెంపాడు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, భీమ, ఎస్ఎల్‌బిసి, దుమ్ముగూడెం, 'కాతాలపల్లి' ఉన్నాయి.
- రెండు లక్షల ఎకరాలకు సాగునీటిని కల్పించేందుకు అన్ని వాగులు, ఉప నదులపై చెక్ డ్యామ్‌లు, బ్యారేజిలు వంటి 2 వేల మైనర్ ఇరిగేషన్ నిర్మాణాలను చేపడతాం.
- రెండు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు 2 వేల మైనర్ ఇరిగేషన్ చెరువులను నిర్మిస్తాం.
- మండలానికి 2 మెగావాట్ల సౌర విద్యుత్ స్టేషన్‌లను ఒక సంవత్సరంలో నిర్మించి, రైతులకు పగటి వేళంతా దాదాపు 10 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా జరిగే విధంగా చూడగలము. ప్రతి సంవత్సర 2 మెగా వాట్ల చొప్పున వచ్చే 5 సంవత్సరాలలో ప్రతీ మండలానికి 10 మెగావాట్ల విద్యుదుత్పత్తి. తెలంగాణా లోని 450 వ్యవసాయ మండలాలకు ఇట్టి సౌకర్యాన్ని 5 సంవత్సరాల్లో అన్ని పంపు సెట్లకు విస్తరింపజేయగలము.

- వర్షాధారంపై ఆధారపడిన మెట్ట ప్రాంతల పరీవాహక ప్రాంతం అభివృద్ధి ద్వారా 5 ఏళ్ళలో కొత్తగా 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించటానికి కృషి చేస్తాం.
- యుద్ధ ప్రాతిపదికన రెండేళ్ళలో ఎస్.ఆర్.ఎస్.పి. వరద ప్రవాహ కెనాల్ నిర్మాణం పూర్తి.
- నాగార్జున సాగర్ ఎడమ కాల్వ రైతులకు కేటాయించిన 132 టి.ఎం.సి.ల నీటిని అందుబాటులో ఉంచడం.
- ఎస్.ఎల్.బి.సి. నుంచి నల్గొండ జిల్లాకు 3 లక్షల ఎకరాలకు నీటిని సరఫరా చేయడం.
- మహబూబ్‌నగర్ జిల్లాలో 89 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం ద్వారా రాజోలిబండ రైతులకు 15.9 టి.ఎం.సి. నీటిని అందించడం.
- జూరాల ప్రాజెక్టు క్రింద కాల్వలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం. ఈ ప్రాజెక్టు క్రింద 1.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం.
- నాగార్జున సాగర్ దుమ్ముగూడెం కింద టెయిల్ పాండ్‌ను పూర్తి చేసి, రివర్సబుల్ పంప్‌సెట్లు పని చేయించడం. తద్వారా తెలంగాణ గ్రిడ్‌కు 700 మెగావాట్ల పీక్‌లోడ్ డిమాండ్‌ను సాధించడం వీలవుతుంది.
- గోదావరి నదిపై సూరారం వద్ద, ప్రాణహిత, ఇంద్రావతి రిడ్జ్ లైన్ (Ridge Line) పై మేజర్ డ్యామ్ నిర్మాణం. దీని ద్వారా తెలంగాణలోని వర్షాధారం లేని ప్రాంతాల్లో 50 లక్షల ఎకరాలకు కనీసం 500 టి.ఎం.సి.నీటిని మళ్ళించ వీలవుతుంది. (ఇచ్చంపల్లి ప్రాజెక్టును విరమించినందున ఈ డ్యామ్ నిర్మాణం ప్రతిపాదించాం.)
- గోదావరి నదిపై Step Ladder Technology తో పెద్ద బెల్లాల, ఎల్లంపలి (నిర్మాణంలో ఉంది), సూరారం, కంతాలపల్లి (నిర్మాణంలో ఉంది), దుమ్ముగూడెం (నిర్మాణంలో ఉంది), భద్రాచలం వద్ద పలు ఆనకట్టలు మరియు లాక్ (Lock)ల నిర్మాణం. ఇందువల్ల జలవిద్యుత్ ఉత్పత్తికి గరిష్ట సామర్థ్యాన్ని పొంద వీలవుతుంది. సుమారు 120 రోజులకు రమారమి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని అంచనా. గోదావరిపై వివిధ ప్రాంతాలనుంచి మొత్తం తెలంగాణకు నీటిని చేర్చటానికి ఈ విద్యుత్ సరిపోతుంది.
- సముద్ర నావలను ఎల్లంపల్లి వరకు ప్రయాణం చేసేందుకు నదీ రవాణా వ్యవస్థను ఏర్పరచటం.
- పాలమూరు రంగారెడ్డి జిల్లాల ఎత్తిపోతల పథకము పూర్తి చేస్తాము.
- పెండింగ్ ప్రాజెక్టులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేసి ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తాము.
- ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరిస్తాము.
- పూర్తి స్థాయిలో మూసీ ప్రక్షాళన చేస్తాము.

## 6. వ్యవసాయం

తెలంగాణలోని బిజెపి ప్రభుత్వం, వ్యవసాయానికి, రైతాంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుంది. వ్యవసాయంపై ప్రత్యక్ష ప్రభావం చూపగల ఈ దిగువ అంశాలపై దృష్టి కేంద్రీకరించి, తెలంగాణ వ్యవసాయ సామర్థ్యాన్ని పూర్తి వినియోగంలోకి తెస్తాం. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తాము.

### 6.1 వ్యవసాయ విధానం

వ్యవసాయరంగానికి పెద్ద పీట వేస్తూ, వ్యవసాయ విధానానికి సంబంధించి ఈ దిగువ అంశాలకు బిజెపి ప్రాధాన్యం ఇస్తుంది. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించడం జరుగుతుంది.

- వార్షిక ఆర్థిక బడ్జెట్‌తో పాటు, వ్యవసాయం, పశుపోషణ, నీటిపారుదల రంగాలకు సంబంధించి అసెంబ్లీలో ప్రత్యేకంగా బడ్జెట్ ప్రవేశపెడతాం. తద్వారా వ్యవసాయం పై తగిన శ్రద్ధ చూప వీలవుతుంది. అలాగే వ్యవసాయ రంగ పరిణామాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియచెప్ప వీలవుతుంది. వ్యవసాయం, పశుపోషణకు సంబంధించిన రంగాల పురోగతిని చర్చించటానికి, మదింపు చేయటానికి అసెంబ్లీలో తగినంత సమయం లభిస్తుంది.

- తెలంగాణ వ్యవసాయ నిధి ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. తద్వారా వ్యవసాయరంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన నిధులు సమకూర్చ వీలవుతుంది.
- పారిశ్రామికాభివృద్ధికి వ్యవసాయేతర భూమిని మాత్రమే వినియోగించేలా విధానాన్ని రూపొందించటానికి కృషి చేస్తాం. సారవంతమైన వ్యవసాయ భూమిని వ్యవసాయ పనులకు మాత్రమే ఉపయోగించడం జరుగుతుంది.
- స్పెషల్ అగ్రి డెవలప్‌మెంట్ జోన్‌ను ఏర్పాటుచేసి అనుబంధంగా వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, వేర్ హౌసింగ్ వంటి మౌలిక పరిశ్రమలను నెలకొల్పుతాం.
- స్వామినాథన్ కమిషన్ సిఫారసులను సమర్థవంతంగా అమలు.
- రైతులందరికీ ఆరోగ్య బీమా; అరవై ఏళ్ళు పైబడిన రైతులకు పెన్షన్ అందించే విషయాన్ని పరిశీలించటానికి కమిటీని ఏర్పాటు చేస్తాం. మరో ప్రత్యామ్నాయంగా 60 ఏళ్ళు నిండిన రైతుకు నెలకు రూ.3 వేల పెన్షను అందించే విషయాన్నీ ఈ కమిటీ పరిశీలిస్తుంది. పంట విక్రయం ద్వారా వచ్చే మొత్తంలో 2 శాతాన్ని రైతు సమకూరిస్తే అంతే మొత్తాన్ని ప్రభుత్వం, జాతీయ పెన్షన్ పథకానికి జమ చేస్తుంది.
- పంటల మార్కెట్ ధరను నిర్ణయించడంలో రైతు సంస్థలకు గణనీయ పాత్ర కల్పిస్తూ రాష్ట్రస్థాయి కమిషన్‌ను నెలకొల్పుతాం. వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,100 చొప్పున మద్దతు ధర చెల్లించటానికి కృషి చేస్తాం. ప్రత్తికి రూ. 5,000 ధర కల్పిస్తాము. రైతు పండించిన పంటలకు లాభసాటి ధర అందేలా కృషి చేస్తాం.
- వ్యవసాయ పంటలకు మార్కెట్ ధరను నిర్ణయించేందుకు రైతులు, ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన రాజ్యాంగబద్ధ బోర్డును ఏర్పాటు చేస్తాం. సిఎసిపి ప్రకటించిన కనీస మద్దతు ధరకు, మార్కెట్ ధరకు మధ్య వ్యత్యాసాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది.
- ఎంఎన్ఆర్ఇజిఎస్ కార్యకలాపంలో భాగంగా ప్రైవేట్ సంస్థల్లో వ్యవసాయ పనులను అనుమతించాలన్న సిఎసిపి సిఫారసుపై సమగ్ర అధ్యయనం, ఏకాభిప్రాయ సాధనకు కృషి.
- విత్తనాలు, వ్యవసాయ ఉపకరణ రంగాలకు సంపూర్ణ మద్దతు. ఇదే సమయంలో నకిలీ విత్తనాల నిరోధానికి గట్టి కృషి చేస్తాం.
- రైతులకు సకాలంలో విత్తనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. రైతులకు కల్తీలేని ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందేలా గట్టి పర్యవేక్షణ.
- భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి ఒకే చోట రెండు ఎకరాల భూమి కేటాయించటానికి కృషి చేస్తాం. రెండు ఎకరాల కంటే తక్కువ ఉన్న వ్యవసాయ కార్మిక కుటుంబానికి ఆ తేడా భూమిని కేటాయిస్తాం. ఈ కుటుంబాలకు అవసరమైన నైపుణ్యాలు అందించటానికీ పాటుపడతాం.
- సంగారెడ్డి, కరీంనగర్, నిజామాబాద్, మంచిర్యాల, నిర్మల్, మహబూబ్‌నగర్, ఇబ్రహీంపట్నం, శంకర్‌పల్లి, వరంగల్, జనగామ, ఖమ్మం, మణుగూరు, నల్గొండ, మిర్యాలగూడ, గద్వాలలో వ్యవసాయాధార పరిశ్రమలు నెలకొల్పుతాం.
- తొమ్మిది గంటల పాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను మెరుగుపరచటానికి వ్యవసాయ ఫీడర్లను వేరుచేస్తాం. దీనివల్ల సరఫరా 12 గంటల వరకు పెంచ వీలవుతుంది.
- ఉద్యానవన విశ్వవిద్యాలయం ఏర్పాటు. ఉద్యానవన హబ్‌లు, సహకారరంగం లేదా ప్రభుత్వ రంగంలో కూరగాయలు, పండ్ల ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు కమిటీ ఏర్పాటు. ఇందువల్ల అవి పాడైపోకుండా చూసి, పెద్ద ఎత్తున ఎగుమతి చేయ వీలవుతుంది.
- ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా శీతల గిడ్డంగులు, ఆధునిక వేర్ హౌసింగ్ సదుపాయాల అభివృద్ధికి కృషి. నల్లగొండ జిల్లా కేంద్రంలో బత్తాయి మార్కెట్ ఏర్పాటు చేస్తాము.
- మెట్‌పల్లిలో పసుపు మార్కెట్ యార్డుతో పాటు అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహిస్తాం.

- వరంగల్, కరీంనగర్ ప్రాంతాలలో ప్రత్తికి అనుబంధంగా పరిశ్రమలు నెలకొల్పడానికి, అదే విధంగా మార్కెట్ యార్డు అభివృద్ధికోసం కృషి చేస్తాం.

- గ్రామ లేదా మండలస్థాయిలో గిడ్డంగుల నిర్మాణాన్ని ప్రోత్సహించడం. ఇందువల్ల స్థానిక రైతులు, ఆహారధాన్యాల సేకరణ సంస్థలు తమ ప్రాంతంలోనే నిల్వ చేసుకునే సౌకర్యం అంది వస్తుంది. అనేకసార్లు ధాన్యాన్ని రవాణా చేసే ప్రయాస తప్పి, ప్రజాపంపిణీకి తదనంతరం వినియోగించవచ్చు. ప్రకృతి ప్రతికూలతల వల్ల ధాన్యం చెడిపోకుండా కూడా చూడ వీలవుతుంది.

- సమాచార, సలహాపూర్వక సేవలను రైతులకు అందించేందుకు, ఇంటర్నెట్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ (ఐసిటి) వినియోగాన్ని చేపడతాం. ఉదాహరణకు ఇ-సాగును చెప్పుకోవచ్చు. రైతు పంపిన పంట ఫోటో ఆధారంగా క్రమం తప్పకుండా వ్యవసాయ క్షేత్రంలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలను సూచించవచ్చు. ఈ కార్యక్రమాలలో ఐ.టి. సంస్థలకు, ఐఐఐటి(హెచ్) వంటి విశ్వవిద్యాలయాలకు భాగస్వామ్యం కల్పిస్తాం.

- పాడి పరిశ్రమ అనాది కాలం నుంచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టుగా నిలిచింది. పశు పోషణకు మద్దతునివ్వటానికి ప్రత్యేకంగా అప్పిలేట్ అథారిటీని నెలకొల్పుతాం. అధిక పాల దిగుబడినిచ్చే పశువులను సమకూర్చడం, గ్రామంలో ప్రతి జంటకూ ఐదు ఆవులు లేదా గేదెల పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం పాడి రైతులకు అండగా నిలుస్తుంది. ఐదు పాడి పశువులు పొందిన రైతులు, 6 శాతం వడ్డీపై దీర్ఘకాలిక రుణాన్ని తిరిగి చెల్లించవచ్చు. ఈ రుణాన్ని కూడా వారు సరఫరా చేసిన పాలకు చెల్లించాల్సిన మొత్తంలో జమ చేస్తారు. ప్రతి గ్రామంలోని గోదాన భూముల్లోని పచ్చిక బయళ్ళను రైతు సంఘం నిర్వహించి పశుగ్రాసం సరఫరా చేస్తుంది.

- పౌల్ట్రీ ఇండస్ట్రీ గ్రామ ఆర్థిక వ్యవస్థకు పౌష్టికాహార భద్రతను పెంచడం కోసం ఈ పరిశ్రమ ఉపయోగపడుతుంది పౌల్ట్రీ అభివృద్ధి కోసం బిజెపి కట్టుబడి ఉంది. పౌల్ట్రీ రంగాన్ని వ్యవసాయ అనుబంధ రంగంగా బిజెపి గుర్తిస్తున్నది. పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధి కోసం తక్కువ వడ్డీ రుణాలను బిజెపి కల్పిస్తుంది. పౌల్ట్రీ రంగానికి అవసరమైన విద్యుత్‌కు సబ్సిడీ అందిస్తుంది. పౌల్ట్రీ అనుబంధ పరిశ్రమలకు కూడా సబ్సిడీని అందిస్తూ ఎగుమతుల అవకాశాలను కల్పిస్తుంది.

- మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రతి మండలంలో 5 ఎకరాల భూమిని బిజెపి ప్రభుత్వం కేటాయిస్తుంది.

### 6.2 రైతులకు మార్గనిర్దేశం

- ప్రపంచ వ్యాప్తంగా అమలులో ఉన్న అత్యుత్తమ విధానాలు, ఆధునిక టెక్నాలజీలపై రైతులకు అవగాహన కల్పించటానికి శిక్షణ పొందిన వ్యవసాయ సిబ్బందిని రిక్రూట్ చేస్తాం.

- ప్రతి మండలంలో ఐదుగురు చొప్పున వ్యవసాయ విస్తరణ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఇందువల్ల తెలంగాణ రాష్ట్రంలో అదనంగా 2500 మంది సిబ్బంది అందుబాటులో ఉంటారు.

- ప్రతి జిల్లాలో పారా అగ్రికల్చరల్ శిక్షణ సంస్థను నెలకొల్పుతాం. వీటిని స్వతంత్ర యూనిట్‌గా గానీ లేదా ఇప్పుడున్న యూనివర్సిటీలకు అనుబంధంగా గానీ ఏర్పాటు చేస్తాం. ప్రతి సంస్థ అత్యుత్తమ వ్యవసాయ విధానాలపై కోర్సులు అందిస్తాయి. సాధ్యాసాధ్యాలను బట్టి, ఈ తరహా కోర్సులను ఐ.టి.ఐ.లలో ప్రవేశపెట్టే విషయాన్నీ పరిశీలిస్తాం.

- అన్ని జిల్లాల్లో ప్రత్యేకించి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, నల్లగొండ జిల్లాల్లో భూసార పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం. సంబంధిత ప్రభుత్వశాఖలు, ఎన్‌జివోలను ఇందులో భాగస్వామ్యం చేస్తాం.

- వివిధ పథకాల ద్వారా వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహిస్తాం. వ్యవసాయ ఉపకరణాల కొనుగోలుకు సబ్సిడీలు, తక్కువ వడ్డీ రుణాలను సమకూరుస్తాం. ఇందువల్ల వ్యవసాయ కార్మికులపై ఆధారపడటం తగ్గి దీర్ఘకాలంలో వ్యవసాయ దిగుబడులు పెరగటానికి వీలవుతుంది.

- భూసార పునరుద్ధరణకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, అగ్రిక్లినిక్ క్లస్టర్లను నెలకొల్పుతాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకు కావలసిన నిధులు సమకూరుస్తాయి. నాబార్డ్ సహకారంతో భూసార పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.

### 6.3 వ్యవసాయ పరపతి, సబ్సిడీలు, బీమా

- ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడల బెడదతో పంట నష్టపోతే చెల్లిస్తున్న పంటల బీమా రేట్లను ఎకరాకు రూ.10 వేలకు పెంచుతాం. రైతుపై భారం పడకుండా ఇలాంటి సందర్భాల్లో వ్యవసాయ రుణాలను పూర్తిగా రద్దు చేసే ఆలోచన కూడా ఉంది.
- ప్రధాన పంటలకు బీమా యూనిట్ ప్రాంతాన్ని, గ్రామ లేదా గ్రామ పంచాయతీ స్థాయి కంటే తక్కువ యూనిట్‌కు తగ్గించవచ్చేమో మదింపు చేయవలసిందిగా నిపుణుల బృందాన్ని కోరతాం.
- 1 లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న అర్హులైన రైతులందరికీ రుణమాఫీ.
- వ్యవసాయ రుణాలను ఏడాదిలోగా చెల్లించినట్లయితే రాష్ట్ర వాటాగా పొందే వడ్డీని మాఫీ చేస్తాం.
- దిగుమతులను తగ్గించి, రైతు ఆదాయాన్ని పెంచేందుకు నూనె గింజలు, పప్పు దినుసుల సాగుకు సబ్సిడీలు సమకూరుస్తాం.

### 6.4 ఆహారం, పౌర సరఫరాలు

ప్రజా పంపిణీ వ్యవస్థపై జస్టిస్ ఆధ్వా కమిటీ సూచనలను, సివిసి సిఫారసులను బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుంది. వృథా, లీకేజీలు లేకుండా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ దిశగా తీసుకునే కొన్ని చర్యలు దిగువ ఇస్తున్నాం. అయితే ఈ చర్యలకే పరిమితం కాబోము.

- కేటాయింపు నుంచి పంపిణీ వరకూ ఆహార ధాన్యాల లెక్కలను ఖచ్చితంగా నిర్వహించేందుకు పూర్తి కంప్యూటరీకరణ, ఆటోమేషన్.
- చౌకధరల దుకాణాలు వీటిని అమలుచేసేలా చూస్తాం.
  - ❖ నిర్ణీత వేళలను పాటించడం, నమూనాలను ప్రదర్శించడం, స్టాక్‌బోర్డుల ఏర్పాటు.
  - ❖ చౌకధరల దుకాణాలను లాభసాటిగా ఉండేలా తీర్చిదిద్దేందుకు కిరాణా, ఇతర గృహోపయోగ వస్తువుల విక్రయానికి అనుమతిస్తాం.
- ఎంపిక చేసిన ప్రాంతాల్లో సంచార వాహనాల ద్వారా చౌకధరల దుకాణాల నిర్వహణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో అమలులోనున్న ప్రజాపంపిణీ వ్యవస్థను విజయవంతంగా అమలుచేస్తున్నాయి. అక్కడ అనుసరించిన పద్ధతులను ప్రవేశపెట్టడానికి కృషి చేస్తాం.

## 7. విద్య, ఉద్యోగాలు, నైపుణ్యాలు, పరిజ్ఞాన నిర్వహణ

### 7.1 ప్రాథమిక, మాధ్యమిక విద్య

ప్రాథమిక, మాధ్యమిక విద్యకు సంబంధించి బిజెపి ప్రభుత్వం ఈ దిగువ అంశాలపై దృష్టి నిలిపి పనిచేస్తుంది.

- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యాబోధన. బాగా అవసరం ఉన్న ఈ నైపుణ్యాలను చిన్ననాటినుంచే అలవరచడంకోసం ప్రతి పాఠశాలకు కంప్యూటర్లను, ఇంటర్నెట్ సౌకర్యాన్ని అందిస్తాం.
- అన్ని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రాథమిక, ఉన్నత విద్యలో నాణ్యమైన విద్యను పర్యవేక్షించటానికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.
- తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబింపచేసే పాఠాలు, హైస్కూల్ విద్యలో చేర్చటం.
- మదరసాల ఆధునికీకరణ, కంప్యూటరీకరణ, ప్రయోగాత్మకంగా వృత్తివిద్యతో మదరసాలను అనుసంధానించడం.
- పెరుగుతున్న ధరల కారణంగా ఆహారంపై పడే ద్రవ్యోల్బణ ఒత్తిళ్ళను దృష్టిలో పెట్టుకుని ఒక్కో విద్యార్థిపై వెచ్చించే మధ్యాహ్న భోజన బడ్జెట్‌ను రూపొందించడం జరుగుతుంది. పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజూ అందవలసి ఉన్న కేలరీలు (తృణ ధాన్యాలు), ఫైబర్ (పండ్లు, కూరగాయలు), విటమిన్లు (ఆకుకూరలు మొదలైనవి), ప్రొటీన్ (గ్రుడ్డు, పప్పు దినుసులు) లలో గణనీయ భాగం ఈ భోజనం ద్వారా భర్తీ చేస్తాం.

- ప్రమాణాలను పెంచటానికి అన్ని ప్రభుత్వ హాస్టళ్ళు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఆధునికీకరిస్తాం.
- అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం యోగ, ఇతర శారీరక శిక్షణ కార్యకలాపాలను ప్రవేశపెడతాం.

**7.2 బాలికా విద్యకు ప్రాధాన్యం**

ఈ దిగువ చర్యల ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలను బాలికలకు అనువుగా మార్చడం జరుగుతుంది.

- ఆరో తరగతి నుండి ఆర్థికంగా వెనకబడిన వర్గాల విద్యార్థినులకు సైకిళ్ళు అందచేస్తాం.
- అన్ని పాఠశాలల్లో బాలికల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తాం.
- బాలికల కోసం వృత్తి, విద్యా కోర్సులను ప్రోత్సహిస్తాం.
- అన్ని పాఠశాలల్లో నిర్బంధ స్వీయరక్షణ శిక్షణను అందిస్తాం.

**7.3 ఇంగ్లీషు విద్యకు ప్రాధాన్యం**

ప్రపంచీకరించబడిన ఆర్థిక వ్యవస్థలో ఇంగ్లీషు విద్యా ప్రాధాన్యాన్ని బిజెపి గుర్తిస్తోంది. భారతీయ సంప్రదాయాలు, సంస్కృతితో రాజీ పడకుండానే నాణ్యమైన ఇంగ్లీషు విద్యను అందించవచ్చని పార్టీ భావిస్తోంది. తెలుగు మీడియం విద్యార్థులకు ఇంగ్లీషులో ప్రావీణ్యం అందించటానికి ఈ దిగువ చర్యలు చేపడతాం.

- పారిశ్రామిక సంస్థలు రూపొందించి అందిస్తున్న సాఫ్ట్ స్కిల్స్ కోర్సులను పరిశీలించి, పాఠశాల స్థాయిలో కూడా ఆ తరహా కోర్సులను ఇప్పుడున్న ఉపాధ్యాయుల ద్వారా అందించే విషయాన్ని పరిశీలించడం.
- ట్రెయిన్ ది టీచర్ (టిటిటి) కార్యక్రమాలను నిర్వహించటానికి ఇంగ్లీషులో ప్రావీణ్యం గల భాషా వలంటీర్ల సేవలను ఉపయోగించుకోవటం. విద్యా సంవత్సరం నిర్ణీత కాలాల్లో (వేసవి సెలవులు, పాఠశాల తరగతుల అనంతరం) వర్క్‌షాప్‌లు నిర్వహించడం. ఇంగ్లీషు భాషా నైపుణ్యం పెంచడానికి ఈ వర్క్‌షాప్‌లలో విద్యార్థులు ప్రత్యక్షంగా శిక్షణ పొందే వీలవుతుంది.
- టిఇఎఫ్ఎల్ (టీచింగ్ ఇంగ్లీష్ యూజ్ ఎ ఫారిన్ లాంగ్వేజి)కు చెందిన అంతర్జాతీయ వలంటీర్ల సేవలు పొందటం. ఏడో తరగతి నుండి విద్యార్థులకు ఇంగ్లీషు బోధించడానికి ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాల అమలుకు విధి విధానాలు రూపొందించటం.

**7.4 ఉపాధ్యాయులకు ప్రాధాన్యం**

ప్రాచీన కాలం నుండి భారతీయ విద్యా వ్యవస్థ గురు-శిష్య పరంపరపై విరాజిల్లింది. ఆ సంప్రదాయం ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఈ దృష్ట్యానే ఉపాధ్యాయ వర్గానికి సంబంధించిన ముఖ్యాంశాలను పరిష్కరించకుంటే విద్యారంగం అసంపూర్తిగానే మిగులుతుంది. బిజెపి ఈ దిగువ అంశాలకు కట్టుబడి ఉంటుంది.

- బిజెపి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలల్లో టీచర్ పోస్టుల ఖాళీలన్నింటినీ భర్తీ చేస్తాం.
- అన్నిరకాల ఉపాధ్యాయులకు తమ పరిజ్ఞానాన్ని నిరంతరం పెంపొందింప చేసుకోవటానికి కావలసిన ఉపకరణాలు, శిక్షణ కార్యక్రమాలు అందుబాటులోకి తెస్తాం. శిక్షకుడికి శిక్షణ ఇచ్చే పద్ధతులను (ట్రెయిన్ ది ట్రైనర్ టెక్నిక్స్-టిటిటిటి) ఉపయోగించి ప్రత్యేక వర్క్‌షాపులు, ఆన్‌లైన్ ద్వారా శిక్షణ తరగతులు అందుబాటులోకి తెస్తాం.

**7.5 ఉన్నత విద్య, సాంకేతిక విద్య**

మెరిట్ ఆధారిత విద్యా వ్యవస్థను పెంపొందింపచేయడానికి ప్రభుత్వం ఈ దిగువ చర్యలు తీసుకుంటుంది.

- 'ప్రతిభ కమలం పథకం' క్రింద ఇంజనీరింగ్ కామన్ ప్రవేశ పరీక్షలో అత్యున్నత ర్యాంకులు సాధించిన 25వేల మందికి, మెడిసిన్ ప్రవేశ పరీక్షల్లో అత్యున్నత ర్యాంకులు సాధించిన 500 మందికి, ఎంబిఎ సెట్‌లో అడ్మిషన్ సాధించిన అత్యున్నత ర్యాంకర్లు 500 మందికి ఉచితంగా లాప్‌టాప్‌లు అందిస్తాం.

- ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ఎంసెట్‌లో అత్యున్నత ర్యాంకులు సాధించిన 2 వేల మంది బాలికలకు, ఎంబిఎ-సెట్‌లో అత్యున్నత ర్యాంకులు సాధించిన 100 మంది బాలికలకు లక్ష రూపాయల చొప్పున నగదు బహుమతి అందచేయటం జరుగుతుంది. బాలికలకు చదువు చెప్పించడాన్ని ప్రోత్స హించేందుకే ఈ నగదు బహుమతిని ఉద్దేశించాం.
- అన్ని వర్గాల విద్యార్థులకు ఏ విధమైన పూచీకత్తు లేకుండా 1 శాతం వడ్డీతో రుణాలు కల్పిస్తాం.
- సాంకేతిక విద్య యొక్క ప్రమాణాలను కాపాడేందుకు రాష్ట్ర స్థాయిలో బిజెపి ప్రభుత్వం ఒక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటుచేస్తుంది.

## 7.6 ఉద్యోగాలు, నైపుణ్యాలు, పరిజ్ఞాన నిర్వహణ

### 7.6.1 ఉద్యోగాలు

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు ఉద్యోగాలు, పని లభ్యతే ఆధారం. అభివృద్ధి ఎజెండాకు ప్రాధాన్యమిస్తూనే, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తేవటానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఈ మేరకు బిజెపి ప్రభుత్వం ప్రతి ఏటా లక్ష ఉద్యోగాలను కల్పిస్తుంది.

### 7.6.2 నైపుణ్యాలు, పరిజ్ఞాన నిర్వహణ

తెలంగాణ రాష్ట్రంలో నైపుణ్యం, పరిజ్ఞానం నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వటానికి ఈ దిగువ చర్యలు చేపడతాం.

- ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఐ.టి.ఐ. విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ అందించేందుకు పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం ప్రాతిపదికన ప్రసిద్ధ బహుళజాతి సంస్థల సహకారం తీసుకుంటాం.
- పరిశ్రమలలో ప్రస్తుత అవసరాల ప్రాతిపదికన తగిన నైపుణ్యాలను అందించేలా పారిశ్రామిక సాంకేతిక సంస్థలను తీర్చిదిద్దడం దీంతోపాటు పరిశ్రమ ప్రాయోజిత ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలతో ఐ.టి.ఐ.ల అనుసంధానానికి ప్రభుత్వం పాటుపడుతుంది.
- రాష్ట్రానికి చెందిన వివిధ పారిశ్రామిక కేంద్రాలు (సెజ్‌లు, ఫ్యాబ్ సిటి) కేంద్రంతోనూ (జాతీయ పట్టు అభివృద్ధి మండలి, ఐ.టి.ఐ.లు మొదలైనవి) పారిశ్రామిక సమాఖ్యలతోనూ (సిఐఐ, అసోచామ్) అనుసంధానించటానికి ప్రత్యేకంగా నోడల్ ఏజన్సీ ఏర్పాటు.
- ఉన్నత విద్యా కేంద్రాలు, పారిశ్రామిక కేంద్రాలు, వ్యవసాయ కేంద్రాలు, నైపుణ్య అభివృద్ధి సంస్థలు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యం.
- ఉన్నత విద్యకు సంబంధించిన అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, దేశంలోనే అత్యుత్తమంగా ఉండే రీతిలో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలు, కాలేజీల మౌలిక సదుపాయాలు, పాఠ్యాంశాలు, సిబ్బంది సేవలను అప్‌గ్రేడ్ చేయడం.
- అమెరికా విద్యాశాఖ వారి రేస్ టు ది టాప్ (ఆర్‌టిటి) కార్యక్రమం మాదిరే అంతర్ కళాశాలలు, అంతర్ విశ్వవిద్యాలయాల పోటీ కార్యక్రమ రూపకల్పన. ఉమ్మడి మదింపు విధానం ద్వారా అత్యుత్తమ పనితీరు చూపిన కళాశాలలకు అదనంగా ప్రభుత్వ నిధులు సమకూర్చబడతాయి. సమీప భవిష్యత్తులో ఇంజనీరింగ్, మెడిసిన్, లా, సైన్స్, కామర్స్, బిజినెస్ రంగాల్లో జాతీయ స్థాయి మొదటి పది ర్యాంకుల్లో తెలంగాణకు చెందిన కనీసం ఒక కాలేజి లేదా యూనివర్సిటీ ఉండేలా చూడటం ఈ కార్యక్రమ లక్ష్యం.
- గ్రామ మౌలిక సదుపాయల కోసం ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు. ఈ టాస్క్‌ఫోర్సు రాష్ట్ర ప్రభుత్వంతోను స్థానిక ప్రభుత్వాలతో కలిసి పని చేస్తుంది. ప్రాజెక్టులను గుర్తించటం, ఐ.టి. నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు, జీవనాధార కల్పనా కార్యక్రమాలు మొదలైన వాటితో సహా సౌకర్యాలను ఏర్పరచడంపై టాస్క్‌ఫోర్సు దృష్టి నిలిపి పనిచేస్తుంది. ఆర్థిక వనరుల సమీకరణకు గ్రామ మౌలిక సదుపాయాల నిధిని ఏర్పాటు చేయటం జరుగుతుంది. గ్రామ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులో కమ్యూనిటీ నిర్ణయం తీసుకోవడం, పర్యవేక్షించడం అనేది కీలకాంశం.

### 7.6.3 మహిళల్లో పరిశ్రమల వ్యవస్థాపకత్వాన్ని ప్రోత్సహించడం

- గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు పెద్ద ఎత్తున సాగుతున్న వలసలను నిరోధించటానికి, రెవెన్యూ డివిజన్ స్థాయిలో సహకార సంఘాల స్థాపనలో మహిళలను ప్రోత్సహించడం. గుజరాత్‌లోని అమూల్, లిజ్జత్ పాపడ్ వంటి విజయవంత ప్రాజెక్టులను ఆదర్శంగా తీసుకోవటానికి వాటి నిర్వహణ తీరుతెన్నులను అధ్యయనం చేయడం.
- గ్రామీణ ప్రాంతాల్లో 16-25 వయో పరిధిలోని మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించటానికి ప్రత్యేక ఆర్థిక మద్దతును ఇవ్వడం.
- మహిళా సాధికారతలో భాగంగా గ్రామీణ మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు నైపుణ్యాభివృద్ధి సంస్థలను ప్రారంభించడం.
- అన్ని మున్సిపాలిటీలు, మండలాల్లో ప్రత్యేకంగా మహిళలే నిర్వహించే సూపర్ బజార్‌ల ఏర్పాటు.
- ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించటానికి వారు ప్రారంభించిన సంస్థలను మదింపు చేసి గణనీయంగా టాక్స్ హాలిడేలను అందించడం.
- ఆర్.టి.సి. బస్సుల్లో డ్వాక్రా మహిళలకు 50 శాతం రాయితీపై ప్రయాణ సౌకర్యం కల్పించడం.

## 8. పరిశ్రమలు, వాణిజ్యం

### 8.1 పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య (పిపిపి) స్ఫూర్తిని పునరుద్ధరించడం

అటల్ బిహారి వాజ్‌పేయి సారథ్యంలోని ఎన్‌డిఏ ప్రభుత్వంలో, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) అనేదానిని తమదైన ప్రత్యేక సామర్థ్యాలు కలిగిన రెండు సంస్థలు పరస్పర సహకారంతో ఉభయతారకంగా కలిసి పనిచేయడంగా పరిగణించేవారు. ప్రైవేటు సంస్థ పెట్టుబడులు సమకూర్చి, ప్రాజెక్టు మంచి చెడుల బాధ్యతను పూర్తిగా తీసుకునేది ప్రభుత్వం. తన వంతుగా చట్టపరిధిలో సత్వర అనుమతుల మంజూరు, ప్రతిష్టంభనల తొలగింపు విషయంలో క్రియాశీలపాత్ర పోషించేది.

యుపిఏ ప్రభుత్వం ఈ పవిత్ర భాగస్వామ్యాన్ని ఉద్దేశ్యపూర్వకంగా ఉల్లంఘించింది. అవరోధాల తొలగింపులో ప్రైవేటు సంస్థలకు తగినంత మద్దతును ఇవ్వకపోవడంతో ఎప్పటిలోగా ప్రాజెక్టు అమలవుతుందో తేలక పెద్ద ప్రాజెక్టులు గుదిబండలుగా మారాయి.

బిజెపి ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుంది. ఈ దిగువ చర్యల ద్వారా పిపిపి ప్రాజెక్టుల ఫలప్రద అమలుకు కృషి చేస్తుంది.

- ఈ ప్రాజెక్టుల అమలులో ఎదురైన గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పైలెట్ ప్రాతిపదిక అమలుకు అనుమతిచ్చేలా ప్రాజెక్టుల రూపకల్పన జరుగుతుంది.
- భారీ పెట్టుబడులతో కూడిన బిడ్‌లకు కంపెనీలు స్పందించటానికి తగినంత సమయం కేటాయిస్తాం. ఇందువల్ల ప్రాజెక్టుతో ముడిపడిన రిస్కులను ఆయా సంస్థలు సావధానంగా పరిశీలించ వీలేర్పడుతుంది.
- బిడ్‌ను ఖరారు చేయటానికి ముందే పారదర్శకంగా అన్ని సందేహాల నివృత్తికి పలు దఫాల చర్యలకు వీలు కల్పిస్తాం.
- అక్రమాల నిరోధానికి బిడ్ ప్రక్రియను ఆన్‌లైన్‌లో పూర్తి చేస్తాం.
- మదింపు మార్గదర్శకాలు, వివక్షకు తావులేని విధంగా ఉంటాయి. పారదర్శక ఎంపిక ప్రక్రియ కంటే ముందే ఈ మార్గదర్శకాలను బహిర్గతపరుస్తాం.
- అవరోధాల తొలగింపునకు వీలుగా ప్రాజెక్టు అమలులో బహుళ నమూనాల నుంచి ఎంపికకు అవకాశం కల్పిస్తాం.
- ప్రభుత్వం తరపున వ్యక్తుల జవాబుదారీతనానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. నిర్ణీత శాఖ అధికారికి చెందిన ఫలితాల నిర్ణాయక పత్రంలో ప్రాజెక్టు అమలులో ప్రభుత్వ బాధ్యతలను జతకలపడం జరుగుతుంది.
- వరంగల్‌ను సాంకేతిక విజ్ఞాన అభివృద్ధి కేంద్రంగా తయారుచేస్తాం.

## 8.2 తెలంగాణలో వ్యాపార నిర్వహణా సౌలభ్యం

ప్రపంచ బ్యాంక్ రూపొందించిన వ్యాపార నిర్వహణ నివేదికలో భారత్ ప్రస్తుతం 134వ స్థానంలో ఉంది. భారత్‌లోని 17 నగరాలలో సర్వే చేశారు. ఈ నగరాలలో హైదరాబాద్ కూడా ఉంది. వివిధ రంగాలలో హైదరాబాద్ పని తీరు ఇలా ఉంది.

వ్యాపారం ప్రారంభించడం - ర్యాంక్ 4/17, నిర్మాణ అనుమతుల పొందడం - ర్యాంక్ 4/17, ఆస్తి రిజిస్ట్రేషన్ - ర్యాంక్ 9/17, పన్నుల చెల్లింపు 13/17, సరిహద్దుల ఆవల వాణిజ్యం - ర్యాంక్ 13/17, కాంట్రాక్టుల అమలు - ర్యాంక్ 1/17, దివాలా సమస్య పరిష్కారం - ర్యాంక్ 1/17. ఈ విషయంలో బిజెపి ప్రభుత్వం ఈ దిగువ చర్యలను తీసుకుంటుంది.

- ఆన్‌లైన్ యంత్రాంగం ద్వారా వివిధ ప్రక్రియలకు ఏకగవాక్ష విధానం ప్రవేశ పెడతాం. అందువల్ల రాష్ట్రంలో వ్యాపార నిర్వహణా సౌలభ్యం పెరుగుతుంది. ఈ విషయంలో హైదరాబాద్‌కు అదనంగా వరంగల్, కరీంనగర్‌లను కూడా పరిగణలోకి తీసుకుంటాం.
- ప్రాజెక్టులకు నిర్ణీత కాల వ్యవధిలో అనుమతుల మంజూరు.
- సిఐఐ, ఫ్యాప్సీ, ఆర్‌బిఐ, విద్యుత్ బోర్డులు, బ్యాంకులు వంటి వివిధ స్థాయి సంస్థలకు ఉమ్మడి వేదికను ఏర్పరచటం. ఇందువల్ల విధానాల అమలులో జాప్యాన్ని నివారించవచ్చు.
- ఖర్చులను రాబట్టుకోవటానికి వీలుగా ఉత్పత్తుల కనీస మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయిస్తుంది.
- జీవో 1020ని సవరించి, పటిష్టమైన పారదర్శక సేకరణ చట్టాన్ని తీసుకువచ్చి, సమర్థవంతంగా దాన్ని అమలుచేయడానికి కృషి చేస్తాం.
- ఉపాధి కల్పనతో సబ్సిడీలను ముడిపెడతాం. పెట్టుబడితో సబ్సిడీల బంధాన్ని తొలగిస్తాం.
- 'ఇన్‌స్పెక్టర్ రాజ్'ను తొలగిస్తాం. అన్ని శాఖల ప్రాతినిధ్యంతో ఒకే సమగ్ర తనిఖీ విధానాన్ని అమలుచేస్తాం. అత్యవసర పరిస్థితుల్లో ఆ శాఖాధిపతి అనుమతికి అవకాశం కల్పిస్తాం.
- తెలంగాణ ఉత్పత్తులను మరియు తెలంగాణకు కావలసిన ముడిసరుకుల ఎగుమతులు, దిగుమతులు చేసుకునే విధంగా వరంగల్, పెద్దపల్లి, జమీన్‌కుంట మరియు జనగాంలలో రైల్వే లైన్ల అనుసంధానంతో కూడిన ఎగుమతుల మరియు దిగుమతుల కేంద్రాలను బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

## 8.3 తెలంగాణ పారిశ్రామిక ప్రోత్సాహక విధానం

తెలంగాణలో అమలుచేసే పారిశ్రామిక విధానంలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి:

- తెలంగాణలో పారిశ్రామిక విధాన, ప్రోత్సాహక శాఖ పేరిట పారిశ్రామిక విధానం కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేస్తాం. కేంద్రప్రభుత్వ పారిశ్రామిక విధాన, ప్రోత్సాహక శాఖ (సిడిఐపిపి) తరహాలో ఇదీ పని చేస్తుంది.
- తెలంగాణకు ప్రత్యేక హోదా కల్పించటానికి కృషి చేస్తాం. ఇందువల్ల టాక్స్ హాలిడేలకు వీలేర్పడుతుంది. వాణిజ్య అభివృద్ధి పుంజుకుంటుంది. అయితే కొన్ని జిల్లాలు ఇప్పటికే గణనీయ ముందంజలో ఉన్నందున, జిల్లాల వారీ ప్రత్యేక హోదాను ఉద్దేశించటం జరుగుతుంది. తెలంగాణలోని అత్యధిక జిల్లాలు ప్రత్యేక హోదాకు అర్హత పొందుతాయి.
- రాష్ట్ర పరిధిలోని కార్మిక చట్టాలను పరిశీలిస్తాం. మరింత ఎక్కువగా ఉపాధికి ఊతం ఇచ్చేలా, కార్మికులు పెద్ద సంఖ్యలో పని చేసే పరిశ్రమలకు అవరోధాలను తొలగించేలా కార్మిక చట్టాలను తిరిగి రూపొందిస్తాం.
- ప్రతి మండలంలోని బంజరు, ఊసర క్షేత్రాలను గుర్తించి, పారిశ్రామిక పెరుగుదలలో భూమి బ్యాంక్ వాటాను పెంచుతాం.
- ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రత్యేకించి ఖాయిలా యూనిట్లను పునరుజ్జీవింప చేసేందుకు కమిటీని నియమిస్తాం.
- ప్రత్యేక ఆకర్షక పథకాల ద్వారా తెలంగాణలో ఎన్‌ఆర్‌ఐల పెట్టుబడులను ప్రోత్సహించటానికి కృషి చేస్తాం. ఈ పథకాల్లో రాష్ట్రస్థాయి, మౌలిక సదుపాయాల బాండ్లు, ట్రెజరీ బాండ్లు కూడా ప్రవేశపెడతాం.
- దాణా తయారీ పరిశ్రమలను ప్రోత్సహించేలా కోళ్ళ పరిశ్రమపై ప్రత్యేక దృష్టి. అలాగే పాడి పరిశ్రమాభివృద్ధికి చర్యలు.

- 'T' ఆకారంలో ఈ క్రింది ప్రాంతాల్లో పారిశ్రామిక కారిడార్ బెల్ట్‌ను అభివృద్ధి చేస్తాం.
    - ❖ మంచిర్యాల నుంచి ఖమ్మం.
    - ❖ వరంగల్ నుంచి మహబూబ్‌నగర్
- ఎంఎస్ఎంఇల (మీడియం, స్మాల్ అండ్ మైక్రో ఎంటర్‌ప్రెన్యూర్స్) పునరుజ్జీవనానికి ప్రత్యేక ప్రాధాన్యం. ఉపేక్షించబడ్డ ఈ రంగం అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం ఈ దిగువ చర్యలు తీసుకుంటుంది.
    - ❖ ఈ రంగంలో ప్రగతిని వేగవంతం చేయటానికి ఎంఎస్ఎంఇలకు ప్రత్యేక పన్ను ప్రోత్సాహకాలు, తగిన ఆర్థిక మద్దతు.
    - ❖ స్వల్ప, చిన్న, మధ్య తరహా సంస్థలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా.
- అవసరమైన నైపుణ్యాలను అందించడంలో స్థానిక ఐ.టి.ఐ.లను ప్రోత్సహించి స్థానిక పరిశ్రమ పథకాన్ని పటిష్ట పరచడానికి, మద్దతు ఇవ్వటానికి ప్రభుత్వం అంకితమవుతుంది.
- మల్టీ మోడల్ కంటైనర్ హబ్‌లు
    - ❖ కంటైనర్ డిపోలు, మల్టీ మోడల్ హబ్‌లు
    - ❖ ప్రత్యేకించి దిగుమతులు, ఎగుమతుల కోసం లింక్ రోడ్డు రైలు, ఎయిర్ కార్గో సర్వీసులు
    - ❖ ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించటానికి పిపిపి నమూనా వినియోగం.
- పారిశ్రామికీకరణ, ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసేందుకు రెండో శ్రేణి, మూడో శ్రేణి నగరాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన. సత్వరం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు అంతకంటే వేగంగా మౌలిక సదుపాయాలను కల్పించాల్సి ఉంటుంది. ఈ దృష్ట్యా మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల సత్వరాభివృద్ధిలో ప్రైవేట్ భాగస్వామ్యం కల్పించడం తప్పనిసరి.

**8.4 ప్రత్యేక ప్రాధాన్య పారిశ్రామిక ప్రాజెక్టులు**

- కొత్త పెట్టుబడిదారులను ప్రోత్సహించడం, ఇప్పుడున్న కార్యకలాపాలకు అదనపు ఊతం ఇవ్వడం ద్వారా హైదరాబాద్‌లోని ఫ్యాబ్ సిటీ పునరుద్ధరణ.
- హైదరాబాద్‌లో సెమి కండక్టర్ ఫ్యాబ్ యూనిట్ ఏర్పాటు.
- సెయిల్ సహకారంతో బయ్యారంలో కొత్త ఉక్కు కర్మాగార స్థాపన.
- ఖమ్మం, ఆదిలాబాద్‌లలో విమానాశ్రయాల నిర్మాణం.
- పసుపు రిఫైనరీ ఏర్పాటు. దీని ద్వారా సహకార పథకం ద్వారా 'తయారైన ఉత్పత్తి'గా పసుపును మార్కెట్ చేసుకునే వీలు కలుగుతుంది.
- మార్కెట్‌లో నకిలీ విత్తనాల బెడద లేకుండా చూసేందుకు రైతులు, విత్తన తయారీ సంస్థల సమన్వయానికి క్రమబద్ధీకరణ సంస్థ ఏర్పాటు.
- రామగుండంలోని విద్యుత్ ప్లాంట్ ఉత్పాదక సామర్థ్యంతో ముడిపడి ఉన్న కరీంనగర్-రామగుండం పారిశ్రామిక హబ్ ఏర్పాటు.
- ఆదిలాబాద్‌లో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు. చేనేత సంఘాలకు అవసరమైన నిధుల కేటాయింపు. అంతర్జాతీయ వేదికలపై మార్కెటింగ్ సౌకర్యాలు.
- ఉత్పత్తి అంశానికి ప్రాధాన్యం ఇస్తూ రామాయంపేట-మెదక్ పారిశ్రామిక జోన్ ఏర్పాటు.
- అందుబాటులో ఉన్న స్థానిక ప్రతిభను వినియోగించుకుంటూ హైదరాబాద్ తరహాలో వరంగల్‌లో కూడా ఐటి కారిడార్‌ను నెలకొల్పడం.

- కాజీపేటలో రైల్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రయత్నం.
- ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున పత్తి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ.
- వరంగల్‌లో పత్తి పరిశ్రమ సెజ్ ఏర్పాటు.
- దుబ్బాక, హుజూరాబాద్, కరీంనగర్, మెదక్‌లను హ్యాండ్‌లూమ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం.
- సిరిసిల్లను పవర్‌లూమ్ హబ్‌గా ఏర్పాటు చేస్తాం.

**8.5 తెలంగాణలలో చక్కెర కర్మాగారాలు**

పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య (పిపిపి) ఏర్పాటు కింద 2002లో నిజాం షుగర్స్‌కు చెందిన చక్కెర ఫ్యాక్టరీలను ప్రైవేట్ యాజమాన్యానికి అప్పచెప్పడం జరిగింది. అయితే ఈ ఫ్యాక్టరీల నష్టాల కారణంగా, ఫ్యాక్టరీ యూనిట్లకు చెరకు సరఫరా చేసే నిజామాబాద్ లోని బోధన్, మెదక్‌లోని ముబాజీపేట, కరీంనగర్‌లోని మెట్‌పల్లి ప్రాంత చెరకు రైతులపై తీవ్ర దుష్ప్రభావం పడింది. ఫ్యాక్టరీని మళ్ళీ ప్రభుత్వ నిర్వహణ కిందకి తెస్తాము. ఈ చెరకు ఫ్యాక్టరీని లాభదాయక సంస్థగా తీర్చిదిద్ది, చెరకు రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తాం.

**8.6 సింగరేణి కాలరీలు**

- ఇప్పుడున్న ఓపెన్ కాస్ట్ మైనింగ్ కొనసాగుతుంది. కొత్త ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను అనుమతించము.
- ప్రత్యేకించి సింగరేణి ఉద్యోగస్తులకు సూపర్ స్పెషాలిటీ ఛాతీ ఆస్పత్రులను నెలకొల్పుతాము.
- భూసేకరణ బిల్లు అమలులోకి రావటానికి ముందు జరిగిన భూసేకరణలపై దర్యాప్తు జరిపేందుకు కమిషన్‌ను ఏర్పాటు చేస్తాము. ఆయా భూముల యజమానులకు పాత తేదీ నుంచి నష్టపరిహారం చెల్లిస్తాము.
- గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు ఆదాయ పన్ను నుంచి మినహాయించటానికి కృషి.

**8.7 ప్రత్యామ్నాయ ఇంధన వనరులు**

- తెలంగాణలోని అన్ని కెనాల్స్‌పైన సౌరఫలకాల ఏర్పాటు మరియు వినియోగాల సాధ్యాసాధ్యాల పరిశీలనకు, బ్లూప్రింట్ తయారు చేయటానికి కమిటీ ఏర్పాటు. నీరు ఆవిరై పోవటాన్ని తగ్గించటం, భూసేకరణ ఖర్చులను తగ్గించటం లక్ష్యంగా ఈ ప్రతిపాదన తెస్తున్నాం.
- సవివర విశ్లేషణ తర్వాత తెలంగాణలోని సౌరజోన్‌లో ప్రత్యామ్నాయ ఇంధన హబ్‌ను ఏర్పాటు చేస్తాం. ఇందులో తయారీ యూనిట్లను సౌర ప్రాజెక్టులను నెలకొల్పుతాము. వీటికి ప్రత్యేకంగా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కుదుర్చు కుంటాము.
- సౌర ఇంధన పరికరాల తయారీపై పదేళ్ళపాటు ట్యాక్స్ హాలిడే.
- మండల స్థాయిలో సౌరవిద్యుత్‌ను తయారుచేయటానికి, భారత సోలార్ మాప్ ఆధారంగా క్లస్టర్లను గుర్తిస్తాం. ఇలా ఉత్పత్తిచేసే సౌర విద్యుత్‌ను వ్యవసాయా నికి వినియోగిస్తాం. వినియోగించని విద్యుత్‌ను ఇప్పుడున్న పరిశ్రమలకు కేటాయించి నిరాటంక అభివృద్ధికి ఊతం ఇస్తాం.

**8.8 సమాచార టెక్నాలజీ**

- పని ప్రదేశాల్లో ఐ.టి. ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు. ఐ.టి. రంగాన్ని లేబర్ కమిషన్ పరిధిలోకి తేవడం.
- నిర్ణీత కాల వ్యవధిలో ఐటిఐఆర్ రీజియన్ ఏర్పాటుకు కృషి.
- ఇ-గవర్నెన్స్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు సమకూర్చడం. తద్వారా తెలంగాణకు చెందిన వృత్తి నిపుణులకు ఉపాధి అవకాశాలు అందివస్తాయి. స్థానిక ప్రతిభకు ప్రోత్సాహం లభిస్తుంది.
- కొత్తగా ప్రారంభించే ఐ.టి. కంపెనీ 50 శాతం సబ్సిడీ వినియోగించుకోవచ్చు. మొత్తం ఉద్యోగుల సంఖ్యలో స్థానికులకు 50 శాతం అంతకు మించి ఉద్యోగాలు కల్పించినపుడు మాత్రమే ఈ సబ్సిడీకి అర్హత సాధిస్తారు.

- రెండో శ్రేణి, మూడో శ్రేణి నగరాల్లో ఐ.టి. ఆధారిత సర్వీసులు నెలకొల్పే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాల కల్పన.
- రెండో శ్రేణి, మూడో శ్రేణి నగరాల్లో ఐ.టి. రంగ పెట్టుబడులను ఆకర్షించేందుకు అనువైన సామాజిక మౌలిక సదుపాయాలను ఏర్పరచడం.

### 8.9 చలనచిత్ర పరిశ్రమ

ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ సంస్కృతి, ప్రతిభ, పర్యాటకాలను ప్రోత్సహించడంలో చలనచిత్రాలు సమర్థవంతమైన మాధ్యమంగా పనిచేస్తాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని చలనచిత్ర పరిశ్రమను ఉన్నత శిఖరాలకు తీసుకు వెళ్ళటానికి దిగువ విధంగా కృషిని చేస్తాం.

- అంతర్జాతీయ స్థాయిలో పెద్ద చలన చిత్రోత్సవ నిర్వహణకు కావలసిన నిధులను తెలంగాణ ప్రభుత్వం సమకూరుస్తుంది. అంతర్జాతీయ హైదరాబాద్ ఉత్సవంలో భాగంగా లేదా విడిగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తాం.
- హైదరాబాద్‌ను 'ప్రపంచ గ్రాఫిక్స్ రాజధాని'గా తీర్చిదిద్దేందుకు కృషి. యానిమేషన్, గ్రాఫిక్స్ పార్కు నిర్మాణాన్ని సత్వరం పూర్తి చేస్తాం. యానిమేషన్ కళాశాలను నెలకొల్పుతాం. ఇదే సమయంలో యానిమేషన్ యూనిట్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తాం.
- సృజన కళల కోసం ప్రత్యేక ఆర్థిక జోన్‌ను (సెజ్) నెలకొల్పుతాం. ఇందులో ప్రపంచ ప్రసిద్ధ స్టూడియోను, అంతర్జాతీయ సహకారంతో థీమ్ పార్క్‌ను కూడా ఏర్పాటుచేసే ఆలోచన ఉంది.
- తెలంగాణ ఫిల్మ్ అసోసియేషన్ ఏర్పాటుకు భూమిని కేటాయిస్తాం. చలనచిత్ర పరిశ్రమలోని తెలంగాణ కళాకారులు, సాంకేతిక నిపుణులకు గృహ నిర్మాణ పథకాన్ని అందిస్తాం.
- మరింత మెరుగైన ఆరోగ్య సంరక్షణ కోసం తెలంగాణ కళాకారుల్లోని కొన్ని వర్గాల వారిని ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చటానికి కమిటీ ఏర్పాటు.

### 8.10 గల్ఫ్ వలసదారులు

- గల్ఫ్ వలసదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు.
- గల్ఫ్‌కు వెళ్ళిన వలసదారులందరి సమాచార సేకరణ. వారి సమస్యల పరిష్కారానికి, సంబంధిత దౌత్య కార్యాలయాలతో సమన్వయ కృషి జరపటానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక సెల్ ఏర్పాటు.
- గల్ఫ్ దేశాలలో జైళ్ళల్లో ఉన్న వారికి న్యాయ సమాయం అందించడం కోసం కృషి చేస్తాం. అలాగే గల్ఫ్‌లో ఉద్యోగాలు చేస్తూ చనిపోయినటువంటి కార్మికులకు ఎక్స్‌గ్రేషియాను ప్రకటించడం కోసం చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

## 9. ఆరోగ్యం, పారిశుద్ధ్యం

### 9.1 ఆరోగ్య సంరక్షణ

తెలంగాణ ప్రజలకు పటిష్ట ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం అమలుకు ఈ దిగువ చర్యలు తీసుకుంటాం.

- ఐఎపి (ఇండియన్ ఎకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్) సిఫారసు చేసిన అన్ని వ్యాక్సిన్లను, ప్రభుత్వ ఆస్పత్రుల్లో నవజాత శిశువులందరికీ ఉచితంగా వేయడం జరుగుతుంది.
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌సి) అన్నింటినీ పటిష్టపరుస్తాం. ప్రతి జిల్లాలో నిమ్స్ తరహాలో మినీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటుకు ప్రత్యేకించి బిజెపి ప్రభుత్వం పాటుపడుతుంది. తెలంగాణను దక్షిణాసియా ఆరోగ్య సంరక్షణ రాజధానిగా రూపొందించాలన్నదే బిజెపి లక్ష్యం. అత్యంత నాణ్యమైన, ఖర్చు భరించగలిగే ఆరోగ్య సంరక్షణను అందించడం ద్వారా వైద్య పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం.
- అందరికీ వైద్య పరీక్షలు అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణలోని మొత్తం పది జిల్లాలలో ప్రత్యేకంగా సూపర్ స్పెషాలిటీ డయాగ్నస్టిక్ కేంద్రాలను నెలకొల్పుతాం. అన్ని బిపిఎల్ కుటుంబాలు, ఎన్‌జివోలు ఈ కేంద్రం నుంచి ఉచితంగా సేవలు పొందవచ్చు. మిగిలిన వారికి సబ్సిడీ ఛార్జీలను వసూలు చేస్తారు.

- ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తికాల మగ, ఆడ డాక్టర్లు ఉండేలా చర్యలు తీసుకుంటాం. వారు విధులకు హాజరవుతున్నదీ లేనిదీ పర్యవేక్షించేందుకు ఐసిటి సేవలు వినియోగిస్తాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజలందరి అవసరాలను ప్రత్యేకించి మహిళలు, పిల్లల అవసరాలను తీర్చేలా రూపు దిద్దుతాము.
- పిపిపి నమూనాలో 'అందరికీ ఆరోగ్య బీమా' పథకం అమలుకు విధి విధానాలు రూపొందించటానికి కమిటీని ఏర్పాటు చేస్తాం.
- భారతదేశ తొలి **అత్యవసర ఔషధ విధానాన్ని** తిరిగి ప్రవేశపెడతాం. ఎన్‌డిఏ పాలనలో డాక్టర్ హర్షవర్ధన్ తొలుత దీన్ని అమలుచేశారు. తెలంగాణలో నివసించే వారందరికీ 25 అత్యవసర ఔషధాలను జీవిత పర్యంతం అందుబాటులో ఉంచడం ఈ విధాన లక్ష్యం. ఆయుర్వేద, యునాని, హోమియోపతి, సిద్ధ (ఆయుష్) వైద్య పద్ధతుల్లో కూడా ఈ విధానాన్ని అమలుచేస్తాం.
- మధుమేహం, ఉబ్బసం వంటి దీర్ఘకాల వ్యాధులతో బాధపడే రోగులకు ఆరోగ్య శాఖ ఖర్చుతో జెనెరిక్ ఔషధాలను నిరంతరాయంగా అందచేస్తాం.
- ఆస్పత్రులలో ప్రసవించాలనుకునే గర్భిణులకు **సురక్షిత ప్రసూతి హక్కు**ను కల్పించి ప్రచారం కల్గించడం. ఈ పథకం ద్వారా మహిళలు తాము కోరుకున్న ఆస్పత్రిలో (ప్రైవేట్ లేదా ప్రభుత్వ) ఉచితంగా పురుడు పోసుకోవచ్చు.
- ఆర్థికంగా బలహీనవర్గాల కాలనీల్లో ఆరోగ్య సౌకర్యాల కోసం సంచార ఓపిడిలు అందుబాటులోకి తెస్తాం. 108, 104 సర్వీసులను మరింత సమర్థంతంగా వినియోగించుకోవటానికి చర్యలు తీసుకుంటాం. ఇదే సమయంలో 104 సర్వీసులను రెట్టింపు చేసి, మౌలిక పరీక్ష సదుపాయాలను వాటిలో ఏర్పాటు చేస్తాం. ఆరోగ్యప్రద జీవన సరళి, ఆహారం, వ్యాయామం గురించిన చైతన్యం కల్పించటానికి, వ్యాధి నిరోధక ఆరోగ్య సంరక్షణపై ఆరోగ్య బడ్జెట్‌లో సుమారు 3 శాతం కేటాయిస్తాం.
- రాష్ట్ర వ్యాప్త ఎలక్ట్రానిక్ ఆరోగ్య నిర్వహణా వ్యవస్థను ప్రవేశపెట్టడానికి కృషి చేస్తాం. రోగి అనారోగ్యాలను కంప్యూటర్ వ్యవస్థ ద్వారా ఏ ఆస్పత్రిలోనైనా తెలుసుకునే వీలేర్పడుతుంది. ఆస్పత్రుల పాలనా నిర్వహణను క్రమబద్ధీకరించ టానికి కూడా ఈ వ్యవస్థ ఉద్దేశించింది.
- తెలంగాణ ప్రజలు చెత్త రహిత పరిసరాలు, భద్రమైన పారిశుద్ధ్య వాతావరణంలో జీవించటానికి బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. బహిరంగ మల విసర్జనకు తావులేని విధంగా చర్యలు ఉంటాయి.
- మరింత మెరుగైన మాతా శిశు సంరక్షణ కోసం అదనపు మౌలిక సదుపాయాలతో ఉపకేంద్రాల పటిష్టీకరణ.
- ఆయుష్ (ఆయుర్వేద, యునాని, సిద్ధ, హోమియోపతి) రంగాల్లో పరిశోధనలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ప్రత్యామ్నాయ వైద్య పద్ధతులను ప్రోత్సహించేందుకు ఆస్పత్రుల ఏర్పాటులో సబ్సిడీలను అందచేస్తాం.
- ఆరోగ్య శాఖలో డైరెక్టర్ జనరల్‌ను నియమిస్తాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య సంస్థలు, ప్రైవేట్ ఆస్పత్రులను సమన్వయ పరిచే నోడల్ అధికారిగా ఆయన సేవలు అందిస్తారు.
- పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి ఆరోగ్యం, పారిశుద్ధ్యాలలో అదనపు పెట్టుబడుల సమీకరణకు అవకాశాలను అన్వేషిస్తాం.
- పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి గర్భిణీ మహిళకు గర్భం దాల్చిన 9 నెలలు ఆ తరువాత 10 నెలలు మొత్తం 21 నెలల పాటు **'తల్లి-బిడ్డ పథకం'** క్రింద బిజెపి ప్రభుత్వం నెలకు రూ.2,000లు అందించడం జరుగుతుంది.

## 9.2 లక్ష్య నిర్దేశిత ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు

తెలంగాణ ప్రాంతంలోని వ్యత్యాసాలను బిజెపి ప్రభుత్వం గుర్తిస్తుంది. ప్రత్యేక లక్ష్యాలతో కృషి చేయవలసిన రంగాలను ఎంపిక చేస్తుంది. ఇప్పటి వరకు ఈ దిగువ పేర్కొన్న అంశాలను గుర్తించటం జరిగింది. పాలనా నిర్వహణ కాలంలో ఈ తరహా అదనపు ప్రత్యేక కార్యక్రమాలను మరిన్ని గుర్తించటం జరుగుతుంది.

- నల్గొండ జిల్లాలో 500 కు పైగా గ్రామాలు ఫ్లోరోసిస్ బారిన పడ్డాయి. నీళ్ళలోని ఫ్లోరోసిస్ వలన తలెత్తుతున్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు నల్గొండలోని ప్రతి గ్రామానికి కృష్ణానది నుంచి తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తాం.
- కరీంనగర్ జిల్లాల్లో ఫ్లోరిన్ బారినపడ్డ 94 గ్రామాలలో రక్షిత మంచినీటి సరఫరా నిమిత్తం కృషి చేస్తాం.
- నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలలోని చెంచుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ.

## 10. బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం

### 10.1 బిసిలు, దళితులు, గిరిజనులకు ప్రాధాన్యం

బిసిలు, దళితులు, గిరిజనులకు చెందిన బాలికలు గ్రాడ్యుయేషన్ వరకు విద్యను కొనసాగించటానికి, ఈ వర్గాల ప్రజల్లో బాల్య వివాహాలను నిరోధించడానికి కృషి చేస్తాం. ఇందుకోసం గ్రాడ్యుయేషన్ పూర్తయ్యేవరకూ పెళ్ళికాని ఆడపిల్లలందరికీ రూ.1 లక్ష చొప్పున అందచేస్తాం.

- సఫాయి కర్మచారులు, చెత్త సేకరించే వారికి నాలుగో తరగతి ఉద్యోగులుగా పరిగణించడం జరుగుతుంది. వీరి ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తాం.
- విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తాం.
- తమను ఎస్.టి. జాబితాలో చేర్చాలని గంగపుత్రులు, మత్స్యకారులు, వడ్డెరలు గత ముప్పై ఏళ్ళుగా కోరుతున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక వీరి డిమాండ్‌కు మద్దతుగా నిలుస్తుంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది.
- బిసి సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెడతాం. 20 వేల కోట్ల నిధులను కేటాయిస్తాం. ఫీజు రీఇంబర్స్‌మెంట్‌ను యథాతథంగా కొనసాగిస్తాం.
- ఎస్.సి., ఎస్.టి., బి.సి. సంక్షేమాల మురికి వాడల అభివృద్ధి వంటి కార్యక్రమా లకు కేటాయించిన నిధులను ఇతరత్రా కార్యక్రమములకు మళ్ళించకుండా చర్యలు తీసుకుంటాం.
- కల్లు గీత కార్మికుల అభ్యున్నతిపై ప్రత్యేకంగా దృష్టి పెడతాం. తాటిచెట్ల పెంపకం ద్వారా కల్లుగీత కార్మికులు, రైతు లేదా భూమి హక్కుదారుకు లబ్ది చేకూర్చేలా పథకాలు రూపొందిస్తాం. తాటి లేదా కొబ్బరి చెట్ల నుంచి సహకార రంగంలో నీరాను తయారుచేయడం ద్వారా అదనపు ఆదాయ మార్గాన్ని కల్పిస్తాం. ఒక్కొక్క తాటి చెట్టు నుంచి నెలకు అదనంగా రూ.800 రాబడి వస్తుంది. ఇది రైతుకు గీత కార్మికుడికి అదనపు ఆదాయమే. మార్కెట్‌లో లభ్యమవుతున్న రసాయన పూరిత, కార్బొనేటెడ్ కూల్‌డ్రింకుల స్థానే, స్వచ్ఛమైన ఆరోగ్య పానీయాన్ని వినియోగదారుకు అందించ వచ్చు. దీనికి తోడు అదనంగా నీరాను ఎగుమతి చేసే అవకాశాలూ ఉన్నాయి.
- **సంప్రదాయ కులాల జీవనోపాధి** కార్యక్రమం కింద గ్రామీణ చేతివృత్తుల వారికి (కుమ్మరులు, స్వర్ణకారులు, రజతకారులు, వడ్రంగులు, కమ్మరులు, చేనేత కార్మికులు) భూములను కేటాయిస్తాం. ఒక్కో చేతివృత్తి వారికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సమకూరుస్తాం. ఈ భూముల్లో మినీ వర్క్‌షాపులు నెలకొల్పుకుని, ఉత్పత్తులను తయారుచేసుకోవచ్చు. నైపుణ్యాలు మెరుగుపరచు కోవచ్చు. ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవచ్చు.
- బిసిలు, ఆర్థికంగా వెనకబడిన తరగతులకు చెందిన మొదటి సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు రూ.20 వేలు, రెండవ సంవత్సరం వారికి రూ.23 వేలు, మూడవ సంవత్సరం వారికి రూ.26 వేలు చొప్పున ప్రతిభ స్కాలర్‌షిప్‌లు అందచేస్తాం. డిగ్రీలో మాదిరే ప్రతిభను కనబరిస్తే పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు కూడ దీన్ని కొనసాగిస్తాం.
- తెలంగాణలలోని షెడ్యూల్డ్ ఏరియాల్లో ప్రాంతీయ గిరిజనాభివృద్ధి మండళ్ళు నెలకొల్పుతాం.
- గిరిజనులు తమ సహజ ఆవాసాల నుంచి నిర్వాసితులు కాకుండా తగు చర్యలు తీసుకుంటాం. ఒకవేళ పెద్ద ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటు కారణంగా నిర్వాసితులు అయ్యే పక్షంలో కేంద్ర చట్టాలను ఖచ్చితంగా అమలుజరుపుతాం. సక్రమ పద్ధతిలో రక్షణ, పునరావాసానికి చర్యలు తీసుకుంటాం.
- తెలంగాణ ప్రాంతంలోని గిరిజనులపై సారా తయారీ ఆరోపణలపై అక్రమ కేసులను బనాయిస్తూ జైళ్ళల్లో మగ్గుతున్న వేలాది గిరిజనులపై ఉన్న అక్రమ కేసులను ఎత్తివేస్తాం.

- **సంచారజాతుల** నిర్దిష్ట సమస్యల పరిష్కారానికి కమిటీని ఏర్పాటు చేస్తాం. ఈ ప్రజల అభ్యున్నతికి, స్థిర నివాసాల ఏర్పాటుకు కూడా కమిటీ కృషి చేస్తుంది.
- డిగ్రీ పూర్తి చేసిన ఎస్.సి., ఎస్.టి. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.2 వేలు చెల్లిస్తాం.
- ఎస్.సి., ఎస్.టి. ఫైనాన్స్ కార్పొరేషన్‌ను నెలకొల్పుతాం. ఈ వర్గాల వారి ప్రయోజనాలకు ఉపకరించే ఆస్తుల సృష్టికి ఈ కార్పొరేషన్ పాటుపడుతుంది.
- గిరిజన ఉత్పత్తులు, గిరిజన మానవ వనరులను భారీగా వినియోగించే ప్రాంతంలో గిరిజన స్పెషల్ ఎకనామిక్ జోన్‌ను నెలకొల్పుతాం. గిరిజన ప్రణాళిక, వాస్తు, నిర్మాణ రీతులకు లోబడి ఈ జోన్ రూపుదిద్దుకుంటుంది.
- తండాలలోని వారికి ప్రతి ఆరు నెలలకు ఇద్దరు ముగ్గురు చొప్పున పారా మెడికల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇందువల్ల తక్షణ వైద్య సహాయం అవసరమైనపుడు తండాలోని వారే అందించ వీలవుతుంది.
- కొంతమంది నిరుపేదలు తమ చిన్నారులను విక్రయించటాన్ని చట్టపరిధిలో గట్టిగా అడ్డుకుంటాం. ఈ సమస్య మూలాలను గుర్తించి పరిష్కరించటానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం.
- గిరిజన ప్రాంతాల్లో సంచార ఓపిడిలతో ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ. గర్భిణులకు సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించడం కూడా ఇందులో భాగంగా చేపడతాం.
- గిరిజన ప్రాంతాల్లోని ప్రతి తండాను పంచాయతీగా అప్‌గ్రేడ్ చేస్తాం.

### 10.2 సీనియర్ సిటిజన్లు, వికలాంగులు, వితంతువులకు ప్రాధాన్యం

సీనియర్ సిటిజన్లు, శారీరక వికలాంగులు, వితంతువులు వంటి నిస్సహాయులను ఆదుకోవాల్సిన అవసరాన్ని బిజెపి ఎప్పుడూ గుర్తిస్తోంది. ఈ వర్గాల వారికోసం ప్రత్యేకంగా ఈ దిగువ చర్యలు తీసుకుంటాం.

- తెలంగాణ రాష్ట్ర ఆర్‌టిసిలో సీనియర్ సిటిజనులకు 50 శాతం రాయితీతో ప్రయాణ సౌకర్యం.
- వారి ఆర్థిక స్థితిగతులతో నిమిత్తం లేకుండా సీనియర్ సిటిజనులందరికీ ఆరోగ్యశ్రీ అమలు.
- సీనియర్ సిటిజన్ల జాతీయ విధానాన్ని ప్రాధాన్య ప్రాతిపదికన సంపూర్ణంగా అమలుచేయడం.
- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న సీనియర్ సిటిజనులందరికీ **'ఆత్మీయ పథకం'** పేరున మధ్యాహ్న భోజన పథకం విస్తరణ. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న స్థానిక పాఠశాలల్లోనే విస్తరణ కౌంటర్‌ను ఏర్పాటుచేసి ఈ పథకాన్ని అమలు జరుపుతాం.
- వికలాంగులు గౌరవప్రదంగా జీవించేందుకు వారి హక్కులపై ఐక్యరాజ్య సమితి సదస్సు తీసుకున్న నిర్ణయాల అమలుకు చొరవ.
- సీనియర్ సిటిజనులు, వికలాంగులు, వితంతువులు, నిరుపేద మహిళల నెలవారీ పెన్షన్‌ను రూ.1000/రూ.1500 నుంచి రూ.2000 కు పెంచడం జరుగుతుంది. దీనికి తోడు ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల కారణంగా ఒడిదుడుకులను తట్టుకునేందుకు వీలుగా పెన్షన్ మొత్తాన్ని సర్దుబాటు చేసే యంత్రాంగాన్ని రూపొందిస్తాం.
- అంధులకు, మూగవారికి, చెవిటివారికి మరియు వికలాంగులకు ప్రతి జిల్లాలో హాస్టళ్ళు నిర్మించడంతో పాటు వారిలో నైపుణ్యం పెంచేందుకు కంప్యూటర్ వంటి సాంకేతిక పరికరాలు బిజెపి ప్రభుత్వం అందిస్తుంది.

## 11. స్థానిక సంస్థలు, రాష్ట్ర పాలన

### 11.1 స్థానిక సంస్థల పన్నులు

ఆయా అభివృద్ధి సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీలు ఈ దిగువ వాటిని చేపట్టడానికి అధికారాలు కల్పిస్తాం.

- సహేతుక పన్ను మదింపుకు వీలుగా స్వీయ అంచనాలతో కూడిన, యూనిట్ ఏరియా ఆధారిత ఆస్తిపన్ను మదింపు విధానాన్ని అమలుజరపడం.

- ఆస్తిపన్ను ఆధారిత వసూళ్ళు పెంచటానికి, విచక్షణాధికార జోక్యాన్ని తగ్గించటానికి జిఐఎస్ ఇతర టెక్నాలజీని వినియోగించటం.
- ఆర్థిక సామర్థ్యాల ప్రాతిపదికన ఆస్తిపన్నును క్రమబద్ధీకరించడం.
- సౌర విద్యుత్, వర్షాధార నీటి సంరక్షణ వంటివి అమలుచేస్తున్న బృందాలు, వ్యక్తులకు పన్ను చెల్లింపులో రాయితీలు.

**11.2 స్థానిక సంస్థల మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు**

- నగరాల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్‌లలో మాస్టర్ డెవలప్‌మెంట్ ప్లాన్ రూపొందించటం.
- రక్షిత త్రాగునీటిని అందించటానికి ప్రతి గ్రామంలోను నీటిశుద్ధి కేంద్రాల ఏర్పాటు.
- మున్సిపల్ వ్యర్థపదార్థాల నిర్వహణలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.
- గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ సౌకర్యాలు అందించటానికి పుర నమూనాను ప్రోత్సహించడం. డాక్టర్ అబ్దుల్ కలామ్ ఆకాంక్షలకు అనుగుణంగా, పిపిపిని పెట్టుబడి మార్గంగా వినియోగించి సౌకర్యాల కల్పనకు కృషి చేయటం.
- అన్ని ప్రధాన పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తాం. ముఖ్యంగా మంచినీరు, మురుగునీటి శుద్ధి, చెట్ల పెంపకం, ఫుట్‌పాత్‌లు, ప్రజా రవాణా, పవర్ పార్కులు వంటి సౌకర్యాలు కల్పిస్తాం.
- స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిర్దేశించిన విధంగా స్థానిక సంస్థలకు అవసరమైన ఆర్థిక మద్దతును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది.
- స్వతంత్ర స్థానిక సంస్థలు (ఐఎల్ఎలు) తమ పారిశ్రామిక వాడల నిర్వహణ లలో ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతినే కొనసాగిస్తాం. ఈ సంస్థలు వసూలు చేసే పన్నుల్లో ఎక్కువ భాగాన్ని వారి ఎస్టేట్ల అసోసియేషన్ల దగ్గరే అట్టేపెట్టుకుంటున్నాయి.

**11.3 ప్రొహిబిషన్, ఎక్సైజ్**

ప్రొహిబిషన్, ఎక్సైజ్ రంగాలకు సంబంధించి ప్రభుత్వం ఇలా కృషి చేస్తుంది.

- కల్తీ సారా, కల్తీ కల్లు విక్రయాన్ని అరికట్టడానికి ప్రత్యేకంగా, ఆధునిక టెక్నాలజీ, సమాచార వ్యవస్థతో కూడిన సంచార దళాన్ని నెలకొల్పుతాం. మద్యం దుకాణాలు 'బెల్టుషాపులు'గా మారకుండా చూసేందుకు ఆకస్మిక తనిఖీలు చేస్తాం. చట్టం నిర్దేశించిన ప్రకారమే మద్యం అమ్మకాలు జరిగేటట్లు చూస్తాం.
- ఢిల్లీ తరహాలో ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించే పద్ధతిని దశల వారీగా బిజెపి ప్రభుత్వం అమలుచేస్తుంది.
- గరిష్ట చిల్లరధర అమలుకు వీలుగా వేలం విధానం లేదా నిర్ణీత లైసెన్సింగ్ విధానం ద్వారా గరిష్ట స్థాయిలో వసూళ్ళకు సమర్థవంతమైన యంత్రాంగాన్ని రూపొందిస్తాం. ఇదే సమయంలో మద్యం దుష్ఫలితాలపై ప్రజలను చైతన్య పరచటానికి ప్రతి మద్యం దుకాణదారు ప్రచారం నిర్వహించేటట్లు చూస్తాం.
- బెల్టుషాపులపై ఫిర్యాదుల పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు.

**11.4 వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణ**

- వక్ఫ్ ఆస్తుల నమోదు, నిర్వహణలో పారదర్శక, పటిష్ట విధానాన్ని బిజెపి ప్రభుత్వం అమలుచేస్తుంది. ప్రభుత్వం లేదా ఇతర ప్రభుత్వ సంస్థలు స్వాధీనం చేసుకున్న వక్ఫ్ ఆస్తులను, పరస్పర అంగీకార ప్రాతిపదికపై నిర్ణీత కాలంలో తిరిగి అప్పగించడం జరుగుతుంది.
- తెలంగాణ రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తులను సక్రమంగా సర్వే చేశాక, షియా వక్ఫ్ సంస్థలను గుర్తించడం జరుగుతుంది. 'తెలంగాణ షియా వక్ఫ్ బోర్డు' అనే ప్రత్యేక సంస్థ పరిధిలోకి ఈ సంస్థలను తీసుకువస్తాం.

**11.5 హైదరాబాద్‌లో పార్కింగ్**

హైదరాబాద్‌లో పార్కింగ్ సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం కనుగొనేందుకు, అంతర్జాతీయ నిపుణుల సహాయంతో పార్కింగ్ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తాం.

- హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో బహుళ అంతస్థుల భూగర్భ పార్కింగ్ సౌకర్యం కల్పిస్తాం.

## 12. యువత, క్రీడలు

వివిధ క్రీడా కార్యకలాపాలలో యువత ప్రతిభను వెలికి తీయటానికి బిజెపి ప్రభుత్వం పాటుపడుతుంది. ప్రత్యామ్నాయ ప్రతిభా అంశంగా క్రీడలను ప్రోత్సహించడానికి ఈ దిగువ చర్యలు తీసుకుంటాం.

- 2024 కల్లా హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడా పోటీల నిర్వహణ.
- తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో విశేష ఆదరణ చూరగొన్న వాలీబాల్‌ను రాష్ట్ర క్రీడగా ప్రకటిస్తాం. ఔత్సాహికులను గుర్తించి వారి ప్రతిభను సానబెట్టడానికి ప్రత్యేక శ్రద్ధ. వాలీబాల్ ఒలింపిక్ క్రీడ అయినందున తెలంగాణ క్రీడాకారులకు ప్రపంచ వేదికపై భారత్‌కు ప్రాతినిధ్యం వహించే అవకాశం లభిస్తుంది.
- యువతలో ఒలింపిక్ క్రీడలను ప్రోత్సహించేందుకు స్థానిక స్పోర్ట్స్ అసోసియేషన్ల ఏర్పాటు. ఇప్పుడున్న క్రీడా మైదానాలను మినీ స్టేడియంలుగా అభివృద్ధిపరిచి, యువతీ యువకులను గుర్తించి క్రీడల్లో రాణించేలా టోర్నమెంట్లు నిర్వహిస్తాం.
- వాలీబాల్‌తో పాటు ఒలింపిక్ క్రీడలైన ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్స్, ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెటిక్స్, హాకీ, రెజిలింగ్, బ్యాడ్మింటన్‌లు, దేశీయ క్రీడలైన కబడ్డీ, ఖోఖోలకు కూడా తగినంత ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహిస్తాం.
- అసలు సిసలైన క్రీడాకారులను గుర్తించి అన్ని ప్రభుత్వ రంగ ఉద్యోగాల్లో వారికి గణనీయ సంఖ్యలో రిజర్వేషన్లు కల్పించటానికి యంత్రాంగాన్ని రూపొందిస్తాం. అర్హులైన క్రీడాకారులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా ప్రైవేట్ రంగాల వారిని కూడా కోరతాం.
- ప్రైవేట్ రంగ కంపెనీలను సంప్రదించి వారి ఎస్‌సిఆర్ నగదు నుంచి కార్పస్ ఫండ్ ఏర్పాటుకు కృషి చేస్తాం. ఈ ఫండ్‌తో పాఠశాల స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తాం.
- నిధుల సమర్థ వినియోగానికి, ప్రతి జిల్లాలో ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల వారిలోని క్రీడా ప్రతిభను వెలికి తీయటానికి ఒక కమిటీని ఏర్పాటు చేస్తాం. జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పుతాం.
- ఎంపిక చేసిన షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఎకాడమీలు, క్రీడా హాస్టళ్ళతోపాటు గిరిజన క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తాం. గిరిజనుల్లో క్రీడలను ప్రోత్సహించటానికి కృషి చేస్తాం.
- కోచ్‌ల నియామకాలను క్రమబద్ధీకరించి, క్రమం తప్పకుండా రిక్రూట్‌మెంట్ చేస్తాం.
- ఇప్పుడున్న ఈతకొలనులను పునరుజ్జీవింపచేస్తాం. నియోజకవర్గ స్థాయిలలో కొత్త ఈతకొలనులను ఏర్పాటుచేస్తాం.

## 13. సంస్కృతి, పర్యాటకం

తెలంగాణ ప్రాంతం చారిత్రాత్మకంగా విష్ణుకుండినులు, శాతవాహనుల చరిత్రతో ముడిపడి ఉంది. కాకతీయుల వైభవంతో తెలంగాణ జనజీవనం మమేకమై ఉన్నది. శాతవాహనుల, కాకతీయుల పాలనా వ్యవస్థ నేటి పరిపాలనా వ్యవస్థకు ఆదర్శం. కాకతీయుల కాలం నాటి గ్రామీణ పరిపాలన కోసం ఏర్పర్చిన న్యాయంకర వ్యవస్థ నేటి గ్రామ సచివాలయ ఏర్పాట్లకు స్ఫూర్తి నిచ్చింది. పోతన, పాల్కురికి సోమన వంటి కవులు అందించిన తెలుగు ప్రాదుర్భావాన్ని కాపాడుతాం. శతాబ్దాల కాలంగా తెలంగాణలో విరాజిల్లిన చారిత్రక, సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణ, అభివృద్ధి కోసం బిజెపి కట్టుబడి ఉన్నది.

### 13.1 తెలంగాణ పండుగలు

ఈ దిగువ తెలంగాణ పండుగలను రాష్ట్ర ఉత్సవాలుగా నిర్వహిస్తాం. ఇందుకు కావలసిన నిధులను ప్రభుత్వం సమకూరుస్తుంది.

- **బతుకమ్మ**
- **బోనాలు**
- **సమ్మక్క-సారక్క జాతర**

సమ్మక్క-సారక్క జాతర దేశంలోనే అతి పెద్ద గిరిజన ఉత్సవాలలో ఒకటి. నదీ పుష్కరాలను నిర్వహించిన విధంగానే ప్రతి రెండేండ్ల కొకసారి జరిగేటటువంటి సమ్మక్క సారక్క జాతరకు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపు జరపడంతో పాటు కేంద్ర బడ్జెట్‌ను కూడా

కేటాయిస్తాం. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి లక్షలాదిగా పాల్గొంటున్న ఈ జాతర సందర్భంగా మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం.

**13.2 సంప్రదాయ సంస్కృతీ పరిరక్షణ**

తెలంగాణలోని చేతివృత్తులు ఇతర కళాకారుల సంప్రదాయ నైపుణ్యాలను గుర్తించి, కాపాడేందుకు బిజెపి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. మేథోహక్కులకు (ట్రిప్స్) సంబంధించి ప్రపంచ వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలోని జియోగ్రాఫికర్ ఇండికేషన్ (జిఐ) టాగ్‌ను పొందటానికి లేదా నకిలీల నిరోధానికి ఇప్పటికే జిఐ టాగ్ ప్రతిపత్తి కలిగిన వాటిని పరిరక్షించ టానికి కృషి చేస్తాం. ప్రభుత్వం ఈ దిగువ వాటి పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుంది.

- గద్వాల పట్టణానికి చెందిన కాటన్ జరీ చీరలు
- నల్గొండ భూదాన్ పోచంపల్లికి చెందిన పోచంపల్లి చీరలు
- నిర్మల్ పట్టణానికి చెందిన హస్తకళలు, పెయింటింగ్‌లు, ఫర్నిచర్, బొమ్మలు
- కరీంనగర్‌కు చెందిన వెండి జిలుగు కళ
- చేర్యాలకు చెందిన చేర్యాల స్క్రోల్ పెయింటింగ్
- పెంబర్తికి చెందిన పెంబర్తి మెటల్ క్రాఫ్ట్
- సిద్ధిపేటకు చెందిన గొల్లభామ చీర
- నారాయణపేటకు చెందిన నారాయణపేట చేనేత చీరలు
- నల్గొండలోని చందూరు ఇత్తడిపాత్రలు
- మెట్‌పల్లి ఖాదీ

**13.3 ప్రార్థనా స్థలాలు, యాత్ర స్థలాలు**

సంప్రదాయాలను కళ్ళకు కట్టించే అపూర్వ కట్టడాలు తెలంగాణలో దర్శనమిస్తాయి. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ దిగువ అంశాలపై శ్రద్ధ పెడతాం.

- **తెలంగాణ టెంపుల్ ట్రయల్** (Telangana Temple Trail) లో భాగంగా యాదగిరి గుట్ట, భద్రాచలం, బాసర, కాళేశ్వరం, వేములవాడ, ధర్మపురిలోని దేవాలయాలను అభివృద్ధి పరుస్తాం. విరాళాల ద్వారా సమకూరిన రాబడిని ఆలయ అర్చకుల జీవన స్థితిగతుల మెరుగుకు వినియోగిస్తాం.
- **ముస్లిం పిలిగ్రిమ్ ట్రయల్** (Muslim Pilgrim Trail) లో భాగంగా హైదరాబాద్‌లోని జమా మసీద్, మక్కా మసీదు, కాజీపేటలోని సయ్యద్ షా అఫ్జల్ బియాబని, హైదరాబాద్‌లోని యూసఫా దర్గా, మహబూబ్ నగర్‌లోని జహంగీర్ పీర్ దర్గా, మల్కాజ్‌గిరిలోని మౌలా- అలీ (పహాడ్), నిజామాబాద్‌లోని బడా పహాడ్ దర్గా, హైదరాబాద్‌లోని 450 ఏళ్ళ పురాతనమైన బాద్‌షా అస్గర్ ఖానాలను అభివృద్ధి పరుస్తాము.

**13.4 తెలుగుకు ప్రాధాన్యం**

తెలుగు, ఉర్దూ భాషలు అభివృద్ధి చెందటానికి బిజెపి పాటుపడుతుంది. ప్రజల వాడకం, సాహిత్య పోషణ, రచనల సేకరణ, భద్రపరచడానికి సంబంధించిన అంశాల్లో కృషి చేయటానికి స్వతంత్ర సంస్థలను నెలకొల్పుతాము. ఉర్దూ భాషా అభివృద్ధికి కృషి చేస్తాం.

**13.5 పర్యాటకానికి రోడ్ మ్యాప్**

తెలంగాణ పర్యాటకాభివృద్ధి కృషిలో భాగంగా తెలంగాణలోని అన్ని చారిత్రక ప్రదేశాలను గుర్తించి అభివృద్ధిపరచటానికి ఒక కమిటీని నియమిస్తాం. ఈ దిగువన కొన్ని చారిత్రక ప్రదేశాలను పేర్కొన్నాం. అయితే ఆ ప్రదేశాలకు మాత్రమే పర్యాటకాభివృద్ధి కృషి పరిమితం కాదు.

- వరంగల్‌లో రామప్ప, వేయిస్తంభాల దేవాలయం సహా కాకతీయ హెరిటేజ్ సర్క్యూట్.
- తెలంగాణలోని హిందువులు, ప్రార్థనా స్థలాల అభివృద్ధి.
- కొలనుపాక జైన దేవాలయం.
- చారిత్రక ముస్లిం, క్రైస్తవ కట్టడాలు పరిరక్షిస్తాం.
- గిరిజన సాంప్రదాయాలను పరిరక్షిస్తాం.
- అడవులు, వన్యప్రాణి, పక్షుల సంరక్షణ.
- మెడికల్ టూరిజం హబ్‌గా తెలంగాణకు ప్రాధాన్యం. అదనంగా ఈ రంగాల్లో కూడా మంచి మార్పులకు శ్రీకారం చుడతాం.
- పర్యాటకుడికి స్నేహపూర్వక రవాణా వ్యవస్థగా కొన్ని బస్సులను, ఆటోరిక్షాలను రాష్ట్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా కేటాయిస్తుంది. పర్యాటకులతో సుహృద్భావ సంబంధాలను పాదుగొల్పేందుకు నగర మాప్‌లు, పర్యాటక బ్రోచర్లు, ట్రావెల్ గైడ్‌లతో డ్రైవర్లు, కండక్టర్లను సమకూర్చడం. తద్వారా దేశ, విదేశీ పర్యాటకులకు ఆనందదాయక అనుభవాన్ని కలిగించ వీలవుతుంది. దీనితో బాటు నీళ్ళ సీసాలను కూడా అందుబాటులో ఉంచుతాం. విదేశీ పర్యాటకులతో సంభాషించడంలో కండక్టర్లు, డ్రైవర్లకు శిక్షణ ఇస్తాం.
- ప్రభుత్వమే పరిశుభ్రమైన బడ్జెట్ హోటల్స్ నిర్మించడంతో పాటు, స్వచ్ఛమైన, నాణ్యమైన ఆహారాన్ని 24 గంటలు 365 రోజులూ అందించుటలో భాగంగా ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో 3 నుండి 5 ఏళ్ళ పాటు నిర్వహణ బాధ్యతలను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తాము.

### 13.6 రాత్రివేళ వాణిజ్య కార్యకలాపాలు

రాత్రివేళ వాణిజ్య కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలను బిజెపి ప్రభుత్వం తీసుకుంటుంది. వీటిలో ఈ దిగువ అంశాలు ఉన్నాయి.

- రెస్టారెంట్లు, సినిమాలు, ప్రజలకు ఆసక్తి కలిగించే ఇతర ప్రదేశాలు, వినోద స్థలాల మూసివేసే సమయంలో సడలింపు ఇవ్వడం.
- కొన్ని హామీల ప్రాతిపదికన నిర్ణీత గడువు తర్వాత కూడా వాణిజ్య కార్యకలాపాన్ని కొనసాగించటానికి సరళీకృత లైసెన్స్ పర్మిట్ విధానం (భద్రత, కనీస వేతనాల కంటే ఎక్కువ చెల్లింపు వంటి హామీలను ఈ సంస్థలు నెరవేర్చవలసి ఉంటుంది)
- రాత్రివేళ వాణిజ్య కార్యకలాపాల రంగంలో పెద్ద కార్పొరేషన్లతో పాటు స్థానిక, చిన్న వ్యాపార సంస్థలకు కూడ అవకాశం కల్పిస్తాం. హెరిటేజ్, సంస్కృతి వంటి ప్రత్యేక రంగాల్లో కార్యకలాపాలు సాగించేందుకు ఈ సంస్థలకు ప్రోత్సాహకాలు కల్పిస్తాం.
- పూర్తి భద్రత కల్పించేందుకు రాష్ట్ర పోలీసులు, ప్రైవేటు సెక్యూరిటీ ఏజన్సీలు మరింత సమన్వయంతో వ్యవహరించేందుకు కృషి.

### 13.7 హైదరాబాద్ అంతర్జాతీయ ఉత్సవం

ప్రతి ఏటా జనవరి 1వ తేదీ, 15వ తేదీ మధ్య హైదరాబాద్ అంతర్జాతీయ ఉత్సవం నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. హైదరాబాద్ సుసంపన్న వారసత్వం, సంస్కృతిని పెంపొందింప చేయటం ఈ ఉత్సవ నిర్వహణ లక్ష్యం. ఈ ఉత్సవ మౌలిక అంశాలు కొన్ని :

- కలుషితం కాకుండా ఉత్సవాలను ప్రజలు ఆనందించేలా చూడటం.
- ఈ ఉత్సవాన్ని హైదరాబాద్ ప్రజల వేడుకగా నిర్వహిస్తాం. ఈ కారణంగా ప్రజల గరిష్ట భాగస్వామ్యానికి కృషి చేస్తాం.

- ఆహార ఉత్సవాలు, జానపద కళ, ప్రదర్శనలు, షాపింగ్ ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా హైదరాబాద్ సంస్కృతిని చాటి చెప్పటానికి పాటుపడతాం.
- స్థానిక చేతివృత్తులవారు, సంగీతకారులు, రంగస్థల కళాకారులు పాల్గొనేలా ప్రోత్సాహం.

## 14. శాంతి భద్రతలు

### 14.1 పోలీసు దళాల పటిష్టత

ఒక్కొక్క పోలీసు 551 మంది ప్రజల బాగోగులను చూసుకోవలసి వస్తోందని హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని పోలీసు పరిశోధన, అభివృద్ధి బ్యూరో (బిపిఆర్‌డి) తెలిపింది. కానీ వాస్తవంగా క్షేత్రస్థాయిలో పనిచేసే ఒక్కో పోలీసు 733 మందికి బాధ్యత వహించాల్సి వస్తోంది. ప్రతి 450 మందికి ఒక పోలీసు ఉండాలన్న ఐక్యరాజ్య సమితి నియమాలకు ఇది సరితూగడం లేదు. పూర్వపు ఆంధ్రప్రదేశ్‌లో 886 మంది ప్రజలకు ఒక పోలీసు చొప్పున ఉన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రాధాన్య ప్రాతిపదికన ఈ దిగువ చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

- నాణ్యతలో రాజీ పడకుండా నిర్ణీత కాల వ్యవధిలో మరింత మంది పోలీసు అధికారులను నియమించడం పోలీసుదళంలోకి మహిళల నియామకానికి ప్రాధాన్యం ఇస్తూ, 20 శాతానికి పైగా బలగాలను పెంచడం.
- పోలీసులు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించటానికి మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఉపకరణాలను సమకూర్చడం.
- మహిళలకు సంబంధించిన అంశాల్లో సున్నితంగా ప్రతిస్పందించటానికి వీలుగా పోలీసు స్టేషన్లలో మహిళా పోలీసు అధికారులను నియమించటం, పోలీసుదళాల్లో మహిళలు ఉండటం వల్ల, సాధారణ ప్రజానీకానికి పోలీసు స్టేషన్లు మరింత చేరువ అవుతాయి.
- వి.ఐ.పి. భద్రత కోసం వినియోగిస్తున్న పోలీసు సిబ్బంది విషయాన్ని సమీక్షించడం. వాస్తవంగా అవసరం ఉన్న ప్రముఖులకు మాత్రమే రక్షణ కల్పించడం.

### 14.2 పోలీసు సంస్కరణలు

ప్రకాశ్ సింగ్ అండ్ అదర్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వు మేరకు పోలీసు సంస్కరణల పూర్తి అమలుకు ఈ దిగువ అంశాల్లో చర్యలు చేపట్టటం జరుగుతుంది.

- రాష్ట్ర భద్రతా కమీషన్ (ఎస్ఎస్‌సి)ను ఇందుకోసం ఏర్పాటు చేస్తాం.
- రాష్ట్ర ప్రభుత్వం పోలీసుపై అవాంఛిత ప్రభావం, ఒత్తిడి తేకుండా చూడటం.
  - ❖ విధానపరమైన మార్గదర్శక సూత్రాల రూపకల్పన.
- రాష్ట్ర పోలీసుల పని తీరును మదింపు చేయటం.
- మెరిట్ ప్రాతిపదికన పారదర్శక ప్రక్రియ ద్వారా డి.జి.పి.ని నియమించటం. ఆ పదవిలో కనీసం రెండేళ్ళు కొనసాగేలా చూడటం.
- నిర్వహణా విధుల్లో ఉన్న ఇతర పోలీసు అధికారులు (జిల్లా బాధ్యత చూసే పోలీసు సూపరింటెండెంట్లు, పోలీసు స్టేషను బాధ్యత చూసే స్టేషన్ హౌస్ ఆఫీసర్‌తో సహా) కూడా ఆయా పదవుల్లో కనీసం రెండేళ్ళు కొనసాగేలా చూడటం.
- పోలీసుల దర్యాప్తు విధులు, శాంతిభద్రతల విధులను వేరుచేయటం.
- డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ ర్యాంక్‌కు దిగువ ఉన్న పోలీసు అధికారుల బదిలీలు, పోస్టింగులు, ప్రమోషన్లు ఇతర సర్వీసు విషయాలపై నిర్ణయం తీసుకునేందుకు పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు (పి.ఇ.బి.)ను నెలకొల్పడం. అలాగే డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ ర్యాంక్ కంటే పైనున్న అధికారుల పోస్టింగులు, బదిలీలపై సిఫారసు చేసే బాధ్యత కూడా ఈ బోర్డు నిర్వర్తిస్తుంది.

- పోలీసులంటే సాధారణ ప్రజానీకంలో ఉన్న భయాన్ని తొలగంచటానికి పటిష్ట చర్యలు తీసుకోవటం. తద్వారా ప్రజలకు స్నేహపూర్వక సేవలు అందించేలా పోలీసు స్టేషన్లను తీర్చిదిద్దడం. పోలీసులపై వచ్చే ఫిర్యాదులపై విచారణ జరపటానికి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పోలీసు ఫిర్యాదుల అథారిటీ (పి.సి.ఎ.) ని ఏర్పాటు చేస్తాం. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్, ఆపై ర్యాంకు అధికారులపై వచ్చే దుష్ప్రవర్తన, కస్టోడియల్ మరణాలు, పోలీసు కస్టడీలో తీవ్రంగా గాయపరచటం, అత్యాచారం చేయటం వంటి తీవ్ర కేసులను రాష్ట్ర స్థాయి అథారిటీ విచారణ జరుపుతుంది. డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ కంటే తక్కువ ర్యాంక్ అధికారులపై తీవ్ర దుష్ప్రవర్తనకు సంబంధించి ప్రజల నుంచి అందే ఫిర్యాదులను జిల్లా స్థాయి అథారిటీ విచారణ జరుపుతుంది.

## 14.3 మహిళలపై నేరాలు

మహిళలపై జరిగే నేరాలను ఏమాత్రం ఉపేక్షించకూడదని బిజెపి విశ్వసిస్తోంది. ఢిల్లీ నగరంలో నిర్భయ రేప్ తర్వాత జస్టిస్ వర్మ కమిటీ నివేదికలో పొందుపరిచిన సిఫారసులను ప్రభుత్వం అధ్యయనం చేస్తుంది. ఈ సిఫారసులను పూర్తిగా అమలు చేయటానికి పాటుపడు తుంది. మహిళలపై జరిగే నేరాల విషయంలో పార్టీ ఈ దిగువ చర్యలు తీసుకుంటుంది.

- మహిళలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకించి మహిళల కోసం, 'మహిళలు మాత్రమే పనిచేసే పోలీసు స్టేషన్లు' నెలకొల్పుతాం. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో జిల్లాకు రెండు చొప్పున ఈ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. ఐదేళ్ళ పదవీ కాలంలో ప్రతి మండల కేంద్రంలో కనీసం ఒక 'పూర్తి మహిళా పోలీసు స్టేషన్' నెలకొల్పుతాం.
- అత్యాచారానికి గురైన బాధిత మహిళల వైద్య పరీక్షకు నిర్దిష్ట మార్గదర్శక సూత్రాలను అమలుజరుపుతాం.
- ఇలాంటి అత్యాచార సంఘటనల్లో తలెత్తే వైద్యపరమైన, న్యాయపరమైన అంశాలను పరిశీలించేందుకు అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థను ప్రతిపాది స్తున్నాం.
- నేరం జరిగిన ప్రాంతానికి సంబంధించి పోలీసు పరిధిపై తలెత్తే వివాదాలకు సందేహాలకు తావు లేకుండా పరిష్కరిస్తాం.
- మెడికోలీగల్ కేసుల్లో గాయపడిన వ్యక్తిని లేదా బాధితుడిని సమీపంలో అందుబాటులో ఉన్న ఆస్పత్రికి కాక ప్రభుత్వ ఆస్పత్రికి మాత్రమే తీసుకువెళ్ళాలన్న విధానం కారణంగా అవసరమైన వైద్య సహాయం అందడం లేదు. ఇలాంటి సందర్భాల్లో అనవసర జాప్యాన్ని నివారించేందుకు చర్యలను సూచిస్తాం.
- మహిళల రక్షణకు ప్రత్యేకంగా టోల్‌ఫ్రీ హెల్ప్‌లైను ఏర్పాటు చేస్తాం.
- మహిళా పోలీసు అధికారుల్లో మూడింట ఒక వంతు మంది సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంక్ కంటే పై స్థాయిలో రిక్రూట్ చేయటానికి కృషి.
- 'పూర్తి మహిళా పోలీసు స్టేషన్ల'లో రేప్ బాధితులకు వైద్య సహాయం, న్యాయ సహాయం వంటి సంపూర్ణ సేవల కల్పనకు కృషి.

## 14.4 నేరం; పోలీసు సంక్షేమం

శాంతి భద్రతల పరిరక్షణ మరింతగా మెరుగుపరచటానికి ఈ దిగువ చర్యలు చేపడతాం.

- క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్స్ (సి.సి.టి.ఎన్.ఎస్.) మిషన్ మోడ్ ప్రాజెక్టును నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటాం. తద్వారా బహిర్గత, అంతర్గత ఏజన్సీల నుంచి నేరాలకు సంబంధించిన సమాచార సేకరణ, పంపిణీలను సమర్థవంతంగా నిర్వహించ వీలేర్పడుతుంది.
- సాధారణ ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించి, నమ్మకాన్ని పాదుగొల్పేందుకు ప్రతి పోలీసు స్టేషన్‌లో అంబుడ్స్‌మన్‌లా పనిచేసేందుకు పౌరుల కమిటీని ప్రభుత్వం నియమిస్తుంది. పౌర సమాజం నుంచి పోలీసు సిబ్బంది నుంచి అభిప్రాయాలు స్వీకరించాక, పౌరుల కమిటీ సభ్యుల సంఖ్య, విధి విధానాలను రూపొం దించటం జరుగుతుంది.

- ఇతర దేశాల్లో అమలవుతున్న అత్యుత్తమ పోలీసింగ్ పద్ధతులను పరిశీలించి అమలుకు కృషి. ఉదాహరణకు హింసాకాండ బాగా చెలరేగే ప్రాంతాలను మైక్రో ప్రాంతాలు లేదా హాట్‌స్పాట్‌లుగా గుర్తించి ఆయా ప్రాంతాల్లో మైక్రో పోలీసింగ్‌ను ప్రోయాక్టివ్ పోలీసు చర్యలను అమలుచేస్తున్నారు.
- హోమ్‌గార్డులకు కూడా పోలీసు కానిస్టేబుల్‌కు ఇస్తున్న మూలవేతనాన్ని డి.ఎ.తో కలిపి చెల్లిస్తాం. పోలీసు కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో హోమ్ గార్డులకు 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం.

**14.5 కోర్టుల ద్వారా సకాలంలో, సత్వర న్యాయం**

మన రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు ప్రసాదించింది. చట్టం ముందు అందరూ సమానులే. అయితే తగినంతగా న్యాయవ్యవస్థ లేకపోవడంతో సాధారణ ప్రజలకు సత్వరం న్యాయం అందడం లేదు. సత్వర న్యాయాన్ని అందించి, పెద్ద సంఖ్యలో పేరుకు పోయిన కేసుల పరిష్కారానికి ఈ దిగువ చర్యలు తీసుకుంటాం.

- సత్వర న్యాయం జరిగేలా చూసేందుకు ఇప్పుడున్న చట్టాలు, విధి విధానాల పరిశీలనకు కమిటీ ఏర్పాటు.
- సాయంత్రం కోర్టులు, రాత్రి కోర్టుల ఏర్పాటు కోసం ఇప్పుడున్న మౌలిక సదుపాయాలను మెరుగుచేస్తాం. తుదకు 24/7 కోర్టుల కల సాకారమవుతుంది.
- సుప్రీంకోర్టు సిఫారసులకు అనుగుణంగా హైకోర్టు సహా న్యాయయంత్రాంగం అన్ని స్థాయిలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచటం.
- విద్యార్హతలు, లీగల్ ప్రాక్టీసు అనుభవం పరంగా మేజిస్ట్రేట్లు, ఆ దిగువ న్యాయాధికారుల ఎంపిక ప్రక్రియ పునఃపరిశీలనకు కమిటీ ఏర్పాటు.

**14.6 జైళ్ళు**

తెలంగాణలో ఖైదీల పునరావాసానికి వీలుగా బిజెపి ప్రభుత్వం ఈ దిగువ విషయాల్లో కృషి చేస్తుంది.

- జైలు శిక్ష తర్వాత విడుదలయ్యే ఖైదీల పునరావాసానికి విద్యాపరమైన, వృత్తి పరమైన శిక్షణకు అవకాశాలు కల్పించడం
- ఖైదీలకు క్రమం తప్పకుండా కౌన్సిలింగ్ నిర్వహించడం, మానవీయ పరిస్థితుల్లో వారు మనుగడ సాగించేలా చూడటం.

## 15. గవర్నెన్స్ మరియు సాధారణ పరిపాలన

పరిమిత వనరులను సమర్ధవంతంగా పాలనా యంత్రాంగం వినియోగించుకో గలిగినప్పుడే వైభవోజ్వల తెలంగాణ సాకారమవుతుంది. ఇందుకోసం ఈ దిగువ చర్యలను చేపడతాం.

- తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి రోడ్ మాప్‌ను రూపుదిద్ది అమలు చేయటానికి తెలంగాణ ప్రాంతానికి చెందిన విశ్రాంత అధికారులు, ఇతర నిపుణులతో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తాం. నిర్ణీత కాల వ్యవధిలో స్వల్పకాలిక, సమీప కాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలతో వాస్తవిక ఫలితాల సాధనకు పాటుపడతాం.
- పంచాయతీలకు, పట్టణ స్థానిక సంస్థలకు బాధ్యతలను కట్టబెట్టడానికి ఉద్దేశించిన 73, 74 రాజ్యాంగ సవరణలను పాటిస్తూ అసలు సిసలైన **అధికార వికేంద్రీకరణకు** కృషి చేస్తాం. స్థానిక సంస్థలకు స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చేసిన నిధుల హామీలను తు.చ. తప్పక గౌరవిస్తాం.
- బిజెపి ప్రభుత్వం, వందరోజుల్లోగా అధికారాలతో కూడిన స్వతంత్ర **లోకాయుక్తను** ఏర్పాటు చేస్తుంది. నిజాయితీతో కూడిన, పారదర్శక, అవినీతి రహిత పాలనా యంత్రాంగం ఏర్పాటుకు కృషి చేస్తుంది. రాష్ట్రంలోని స్వతంత్ర అవినీతి నిరోధక యంత్రాంగం, ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి, నేరస్తులకు జాప్యం లేకుండా శిక్షలు పడేలా చూడటానికి అంకితమై పనిచేస్తుంది. ఇదే సమయంలో నిజాయితీగల అధికారులు, పౌరుల రక్షణకు కృషి చేస్తుంది.
- బిసి, ఎస్‌సి, ఎస్‌టిల ప్రస్తుత వర్గీకరణలను సంపూర్ణంగా మదింపు చేయటానికి బిసి, ఎస్‌సి, ఎస్‌టి పునర్వ్యవస్థీకరణ కమిటీని ఏర్పాటు చేస్తాం. చట్టరూపం కల్పించాల్సిన అంశాలపై ఈ కమిటీ సిఫారసులు చేస్తుంది.

- ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ లేదా బి.సి. సబ్ ప్లాన్ నిధులను ఏ ఇతర బడ్జెట్ పద్దుకు మళ్ళించకుండా చర్యలు తీసుకుంటాం. తద్వారా ఈ వర్గాల అభ్యున్నతికి మాత్రమే నిధులు సద్వినియోగ మయ్యేందుకు వీలు కల్పిస్తాం.
- వ్యవసాయం, మౌలిక సదుపాయాల వంటి కీలక రంగాలకు చట్ట సభలో ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెడతాం. ఇందువల్ల ప్రాధాన్య రంగాలపై తగనంత దృష్టి నిలపటానికి, జవాబుదారీతనానికి వీలేర్పడుతుంది. సాధిస్తున్న ప్రగతిని రాష్ట్ర ప్రజలకు వివరించ వీలవుతుంది.
- వినియోగించని నిధుల మొత్తాన్ని, దుబారా వ్యయాన్ని తగ్గించటానికి, బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర వార్షిక ఆర్థిక బడ్జెట్‌లో శూన్యాధార బడ్జెటింగ్ విధానాన్ని ప్రవేశపెడుతుంది. ఇందువల్ల గత ఏడాది నుంచి మార్పులు లేదా తేడాలపై మాత్రమే ఆమోదం పొందకుండా ప్రతి అంశానికీ ఆమోదం పొంద వీలవు తుంది. దీంతో దుబారా ఖర్చును నిరోధించవచ్చు. సమగ్ర సమీక్షకు అవకాశం దొరుకుతుంది.
- పారదర్శక, ప్రతిస్పందించే, అవినీతిరహిత పరిపాలనకు వీలు కల్పిస్తూ ఇ-గవర్నెన్స్‌ను ప్రోత్సహిస్తాం. టెండర్లన్నీ వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉంచుతాం. పెద్ద టెండర్ల కేటాయింపు ప్రక్రియను వీడియో రికార్డు చేస్తాం.
- ప్రజాధనం సమర్థ వినియోగానికి, దుబారా ఖర్చును తగ్గించే ఉత్తమ విధానాల రూపకల్పనకు **'జవాబుదారీ కమీషన్'**ను నెలకొల్పుతాం.
- అవినీతి గురించి ఫిర్యాదులు చేయటానికి సునాయాసంగా వినియోగించగలిగే 'హెల్ప్‌లైన్' టెలిఫోన్ నంబరును అందుబాటులోకి తెస్తాం.
- **'సంపద రక్ష'** పథకం ద్వారా ప్రతి మండలంలో ఒక కమ్యూనిటీ ఫంక్షన్ హాల్, గోడౌన్ మరియు కోల్డ్ స్టోరేజ్ నిర్మించబడతాయి.
- వివిధ ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు ఉద్యోగులు ఎక్కువగా ఉన్నందున వారి హక్కుల పరిరక్షణకు బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుంది.
- గవర్నమెంట్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు, మరియు ఇతర ఉద్యోగులకు ప్రతినెల మొదటి తారీఖున బిజెపి ప్రభుత్వం జీతాలు చెల్లించడం జరుగుతుంది.
- బిజెపి ప్రభుత్వం ఫీ రీఇంబర్స్‌మెంట్ పథకాన్ని మరింత పటిష్ఠ పరచడానికి విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను కాలేజీ యాజమాన్యాలకు ఇవ్వవలసిన ఫీజులను అడ్మిషన్లు వచ్చిన 15 రోజులలో వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది.
- బిజెపి ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు పరుస్తుంది.
- జాతీయ రహదారులలో టోల్‌గేట్ ఫీజులను బిజెపి ప్రభుత్వం నియంత్రిస్తుంది.
- ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వడం జరుగుతుంది.
- గ్రామ కార్యదర్శి వ్యవస్థను పటిష్ఠపరిచి గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను సమర్థ వంతంగా పరిపుష్టి చేయడం జరుగుతుంది.

ప్రజల సమస్యలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 'ప్రజాసమస్యల పరిష్కార సెల్' నెలకొల్పుతాం.

## 16. అడవులు, పర్యావరణం, వన్యప్రాణులు

పర్యావరణానికి, అభివృద్ధికి మధ్య సమతూకం సాధించటానికి ఉపకరించే పరిష్కారాల రూపకల్పనకు పరిశ్రమలు, ఎన్‌జిఓల తోడ్పాటును ప్రభుత్వం తీసుకుంటుంది. వాతావరణ మార్పు మన జీవితాల్లో పెద్ద తేడాను తీసుకువస్తుంది. ప్రతి ఉపకరణం ద్వారా ఇందుకోసం పాటుపడాలి.

- అన్ని అటవీ ప్రాంతాల్లో - టైగర్ రిజర్వ్‌లు, జాతీయ పార్కుల అటవీ సంపద సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ ద్వారా చెట్లు నరికివేతను నిరోధిస్తాం.

- ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ లేదా బి.సి. సబ్ ప్లాన్ నిధులను ఏ ఇతర బడ్జెట్ పద్దుకు మళ్ళించకుండా చర్యలు తీసుకుంటాం. తద్వారా ఈ వర్గాల అభ్యున్నతికి మాత్రమే నిధులు సద్వినియోగ మయ్యేందుకు వీలు కల్పిస్తాం.
- వ్యవసాయం, మౌలిక సదుపాయాల వంటి కీలక రంగాలకు చట్ట సభలో ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెడతాం. ఇందువల్ల ప్రాధాన్య రంగాలపై తగనంత దృష్టి నిలపటానికి, జవాబుదారీతనానికి వీలేర్పడుతుంది. సాధిస్తున్న ప్రగతిని రాష్ట్ర ప్రజలకు వివరించ వీలవుతుంది.
- వినియోగించని నిధుల మొత్తాన్ని, దుబారా వ్యయాన్ని తగ్గించటానికి, బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర వార్షిక ఆర్థిక బడ్జెట్‌లో శూన్యాధార బడ్జెటింగ్ విధానాన్ని ప్రవేశపెడుతుంది. ఇందువల్ల గత ఏడాది నుంచి మార్పులు లేదా తేడాలపై మాత్రమే ఆమోదం పొందకుండా ప్రతి అంశానికీ ఆమోదం పొంద వీలవు తుంది. దీంతో దుబారా ఖర్చును నిరోధించవచ్చు. సమగ్ర సమీక్షకు అవకాశం దొరుకుతుంది.
- పారదర్శక, ప్రతిస్పందించే, అవినీతిరహిత పరిపాలనకు వీలు కల్పిస్తూ ఇ-గవర్నెన్స్‌ను ప్రోత్సహిస్తాం. టెండర్లన్నీ వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉంచుతాం. పెద్ద టెండర్ల కేటాయింపు ప్రక్రియను వీడియో రికార్డు చేస్తాం.
- ప్రజాధనం సమర్థ వినియోగానికి, దుబారా ఖర్చును తగ్గించే ఉత్తమ విధానాల రూపకల్పనకు **'జవాబుదారీ కమీషన్'**ను నెలకొల్పుతాం.
- అవినీతి గురించి ఫిర్యాదులు చేయటానికి సునాయాసంగా వినియోగించగలిగే 'హెల్ప్‌లైన్' టెలిఫోన్ నంబరును అందుబాటులోకి తెస్తాం.
- **'సంపద రక్ష'** పథకం ద్వారా ప్రతి మండలంలో ఒక కమ్యూనిటీ ఫంక్షన్ హాల్, గోడౌన్ మరియు కోల్డ్ స్టోరేజ్ నిర్మించబడతాయి.
- వివిధ ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు ఉద్యోగులు ఎక్కువగా ఉన్నందున వారి హక్కుల పరిరక్షణకు బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుంది.
- గవర్నమెంట్ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు, మరియు ఇతర ఉద్యోగులకు ప్రతినెల మొదటి తారీఖున బిజెపి ప్రభుత్వం జీతాలు చెల్లించడం జరుగుతుంది.
- బిజెపి ప్రభుత్వం ఫీ రీఇంబర్స్‌మెంట్ పథకాన్ని మరింత పటిష్ట పరచడానికి విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను కాలేజీ యాజమాన్యాలకు ఇవ్వవలసిన ఫీజులను అడ్మిషన్లు వచ్చిన 15 రోజులలో వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది.
- బిజెపి ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు పరుస్తుంది.
- జాతీయ రహదారులలో టోల్‌గేట్ ఫీజులను బిజెపి ప్రభుత్వం నియంత్రిస్తుంది.
- ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వడం జరుగుతుంది.
- గ్రామ కార్యదర్శి వ్యవస్థను పటిష్టపరిచి గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను సమర్థ వంతంగా పరిపుష్టి చేయడం జరుగుతుంది.

ప్రజల సమస్యలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 'ప్రజాసమస్యల పరిష్కార సెల్' నెలకొల్పుతాం.

## 16. అడవులు, పర్యావరణం, వన్యప్రాణులు

పర్యావరణానికి, అభివృద్ధికి మధ్య సమతూకం సాధించటానికి ఉపకరించే పరిష్కారాల రూపకల్పనకు పరిశ్రమలు, ఎన్‌జిఓల తోడ్పాటును ప్రభుత్వం తీసుకుంటుంది. వాతావరణ మార్పు మన జీవితాల్లో పెద్ద తేడాను తీసుకువస్తుంది. ప్రతి ఉపకరణం ద్వారా ఇందుకోసం పాటుపడాలి.

- అన్ని అటవీ ప్రాంతాల్లో - టైగర్ రిజర్వ్‌లు, జాతీయ పార్కుల అటవీ సంపద సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ ద్వారా చెట్లు నరికివేతను నిరోధిస్తాం.

- నగరమంతటా బస్సు షెల్టర్ల సంఖ్యను, వాటి నాణ్యతను పెంచడం.
- బహిరంగ ప్రదేశాలలో మూత్ర, మల విసర్జన చేయకుండా చూసేందుకు వివిధ ప్రాంతాలలో సులభ్ టాయ్‌లెట్లను ప్రజలకు మరింతగా అందుబాటు లోకి తేవడం. శుభ్రమైన పారిశుద్ధ్య వసతులను అందుబాటులోకి తేవడం కోసం ప్రైవేటు పబ్లిక్ భాగస్వామ్యం ద్వారా ప్రైవేటు సంస్థలతో కలిసి బిజెపి ప్రభుత్వం పనిచేస్తుంది.
- సక్రమ నిధుల కేటాయింపు, పునరుజ్జీవన కార్యక్రమాల ద్వారా ఇప్పుడున్న శ్మశానాల స్థలాలను మెరుగుపరచడం.
- ట్రాఫిక్ పర్యవేక్షణకు ప్రత్యేక సెల్. నూరుశాతం సిసి టివి కవరేజి.
- అన్ని ప్రజా రవాణా వ్యవస్థల్లో మహిళా పోలీసుల సంఖ్య పెంచడం. అన్ని ఐ.టి., పారిశ్రామిక జోన్లలో మహిలా రక్షక దళం (డబ్ల్యు.పి.ఎఫ్.) ఏర్పాటు.
- ఎం.ఎం.టి.ఎస్.ల ఫ్రీక్వెన్సీని పెంచడం. బస్సులతో వాటి అనుసంధాన్ని మెరుగుపరచడం.
- నిర్ణీత కాల వ్యవధిలో 'హైదరాబాద్ మెట్రో' పూర్తి చేయడం.
- హైదరాబాద్‌ను సైకిళ్ళు వినియోగించే వారికి, వికలాంగులకు అనువుగా మలచటానికి ప్రత్యేక దృష్టి.
- వ్యర్థ పదార్థాల నిర్వహణపై బిజెపి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుంది. వ్యర్థ పదార్థాల నిర్వహణకు సంబంధించిన ఈ దిగువ అంశాలపై దృష్టి సారించి, చెత్తలేని నగరాన్ని రూపుదిద్దటానికి పాటుపడుతుంది.
  1. వ్యర్థ పదార్థాలను ఇళ్ళు, కార్యాలయాల్లోనే డిగ్రేడబుల్, బయో డిగ్రేడబుల్‌గా వేరుచేసేలా చర్యలు తీసుకోవడం. కార్పొరేట్ సంస్థలతో మొదలుపెట్టి దశలవారీగా ఈ కార్యక్రమాన్ని ఇళ్ళకు విస్తరింప చేయటం.
  2. మూలంలోనే వేరు చేసిన వ్యర్థ పదార్థాలను ప్రతి ఇంటినుంచి సేకరించ టానికి ఏర్పాట్లు.
  3. సేకరించిన వ్యర్థ పదార్థాలను బయో డిగ్రేడబుల్ ఇంధనంగా ప్రాసెస్ చేయటం.
  4. డంపింగ్ యార్డుల వికేంద్రీకరణ.
- హెరిటేజ్ భవనాలపై ప్రత్యేక శ్రద్ధ. వాటిని పర్యాటక స్థలాలుగా తీర్చిదిద్దడం.

### 17.9 మహబూబ్‌నగర్

- చేనేత కార్మికులకు ఆరోగ్యశ్రీ పథకం విస్తరించడం. గద్వాల చీరలు నేసే నేత కార్మికులందరికీ రోజుకు రు.300/- లు కనీస వేతనానికి హామీ.
- నేత కార్మికులు ఉపయోగించే ముడి పదార్థాలు, హ్యాండ్‌లూమ్‌పై సబ్సిడీ.
- గ్రామీణ వలసలను తగ్గించటానికి మహబూబ్‌నగర్‌లో ఒక మండలంలోని ప్రతి గ్రామంలో ఇటారిక్స్ **ఒక గ్రామం ఒక ఉత్పత్తి కార్యక్రమం** కింద ప్రత్యేక నైపుణ్య అభివృద్ధికి కృషి చేయడం. ఒక పూర్తి ఉత్పత్తిని గ్రామంలోనే తయారుచేసి హైదరాబాద్‌లో ప్రయోగాత్మకంగా బహిరంగ మార్కెట్‌లో విక్రయించడం ఈ కార్యక్రమ లక్ష్యం.
- హైదరాబాద్‌కు దగ్గరగా ఉండటం వల్ల పర్యాటక స్థలాలను గుర్తించి గ్రామీణ టూరిజం కేంద్రంగా అభివృద్ధి ప్రణాళిక.

### 17.10 నల్గొండ

- నల్గొండలో ఫ్లోరోసిస్ వంటి సమస్యలు ఉన్నందున ఆ జిల్లాలో వైద్య పరిశోధనలో పెట్టుబడి సమకూర్చడం. నల్గొండలో ఎముకల వైద్యానికి సంబంధించి దేశీయ పరిజ్ఞానపు రీసెర్చి ఆస్పత్రి ఏర్పాటు.
- ఫ్లోరోసిస్ ఫలితంగా వైకల్యాలతో బాధపడుతున్న వారికి పెన్షన్ అందించడం.

## బిజెపి ఎన్నికల ప్రణాళికలో కొన్ని ప్రధానాంశాలు

- గుజరాత్ తరహాలో అందరికీ 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా.
- రైతులకు 9 గంటల నిరంతర, నాణ్యమైన ఉచిత విద్యుత్. ప్రతి ఎకరాకు సాగునీరు, పంటలకు లాభసాటి ధర.
- తెలంగాణ వ్యవసాయనిధి ఏర్పాటు ద్వారా సంక్షోభంలో ఉన్న రైతులకు చేయూత.
- భూమిలేని ప్రతి రైతుకు 3 ఎకరాల భూమి పంపిణీ.
- 60 ఏళ్ళపై బడ్డ ప్రతి రైతుకు పెన్షన్.
- ఇళ్లు లేని పేదలకు గృహ నిర్మాణం.
- వేగవంతమైన అభివృద్ధితో యువతకు ఉపాధి.
- ఫీజు రీయింబర్స్‌మెంట్ పటిష్ఠంగా అమలు.
- ప్రతి జిల్లా కేంద్రంలో నిమ్స్ తరహా అధునాతన వైద్యశాల మరియు డయగ్నోస్టిక్ సెంటర్.
- మహిళల రక్షణకు ప్రత్యేక వ్యవస్థ.
- ఛత్తీస్‌గడ్ తరహాలో ప్రజాపంపిణీ వ్యవస్థ మెరుగు పరచడం ద్వారా పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు.
- డ్వాక్రా మహిళలందరికీ బస్ పాసులు
- చేనేత, గీత, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, చాకలి తదితర చేతివృత్తుల వారందరికీ ప్రత్యేక పథకాలు
- డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఎస్.సి., ఎస్.టి. బాలికలకు లక్షరూపాయల పారితోషికం.
- పేద గర్భిణీ స్త్రీలకు పౌష్ఠికాహారం కోసం ప్రతి నెల 2వేల రూపాయలు.
- బి.సి. సబ్‌ప్లాన్ కోసం రూ॥ 20,000 కోట్లు.
- తెలంగాణ అమరుల కుటుంబాలకు రూ॥ 10 లక్షలు, 3 ఎకరాల భూమి లేదా ప్రభుత్వ ఉద్యోగం.
- రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, తక్కువ ధరలకు ఎరువులు
- నిత్యావసర వస్తువుల ధరల అదుపు.

**▪ అవినీతికి తావులేని పాలన, పారదర్శకతతో కూడిన ప్రభుత్వ వ్యవస్థ**

## బిజెపిని గెలిపిద్దాం - కమలం పువ్వు గుర్తుకు ఓటేద్దాం

Effective Chattisgarh

Proven Gujarat Model

Madhya Pradesh Progress

## Telangana BJP combines the best Practices

- National Project status for Pranahitha-Chevella
- Bathukamma as a State Festival
- Subsidy for Solar Pump Sets
- People friendly Police stations
- Corruption free Transparent Governance
- Effective Fee Re-imbursement


# BHARATIYA JANATA PARTY

**TELANGANA STATE**

Dr. Shyama Prasad Mukherjee Bhavan, Nampally

Tel : 040-24653933, 24652200. Web : www.ap.bjp.org